నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 4-6-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:236 పేజీలు:6 వెల: రూ.1/-

పాలిసెట్ ఫలితాలు విడుదల.. 84.20 శాతం ఉత్తీర్ణత

-బాలికలదే పై చేయి

హైదరాబాద్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్)::తెలంగాణ పాలిసెట్‌లో 84.20 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. హైదరాబాద్‌లోని సాంకేతిక విద్యా భవన్‌లో పాలిసెట్ ఫలితాలను ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మే 24న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 92,808 మంది దరఖాస్తు చేసుకోగా 82,809 మంది హాజరయ్యారు. వీరిలో 69,728 మంది (84.20 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 46,319 మంది బాలురు పరీక్షకు హాజరవగా 37,269 మంది (80.47 శాతం), 36,496 మంది బాలికల్లో 32,459 మంది (88.94 శాతం) అర్హత సాధించారు. ఇక ఎంపీసీ విభాగంలో 84.20 శాతం, ఎమ్ బైపీసీలో 82.48 శాతం ఉత్తీర్ణత నమోదయింది.పరీక్ష రాసిన విద్యార్థులు https://sbtet.telangana.gov.in ని వెబ్‌సైట్‌లో తమ ఫలితాలు చూసుకోవచ్చు. ఇందులో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్ డిప్లొమా కోర్సుల్లో ప్రశేశాలు కల్పిస్తారు.

చురక

అధికారం ఊడినంక
అప్పటి పోరు శపథం
అధినేతలో గత ఉద్యమ
ఆలోచన స్మృతిపథం.

కోటలోనే కొలువుదీరి
కొనసాగిన గతపాలన
మరిచేర జనం త్వరగా
మనసుల్లో ప్రతిమూలన

-వేల్పుల నారాయణ
9440433475

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం : మంత్రి పొన్నం

హైదరాబాద్, జూన్ 3:తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీలన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం అనువైన స్థలం కల్పిస్తుందని, వారికి 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

ఇక ఈ ఏడాది కాకతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పాటును ప్రధాని నరేంద్ర మోదీ అవమానించారని, తెలంగాణను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సచివాలయంలో మరోసారి వాస్తు మార్పులు

హైదరాబాద్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ సచివాలయంలో మరోసారి వాస్తు మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటవరకు సెక్రటేరియట్ ప్రధాన ద్వారం నుంచి సీఎం కాన్వాయి సెక్రటేరియట్‌లోకి వచ్చేది. కానీ ఇకపై వెస్ట్ గేట్ నుంచి లోపలికి వచ్చి నార్త్ ఈస్ట్ గేట్ నుంచి బయటకు వెళ్లిపోనున్నట్లు సమాచారం. ఇక సౌత్ ఈస్ట్ ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు జరగనున్నాయి.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వాస్తు మార్పులు చేయించారు. గతంలో ఆరో అంతస్తులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని తొమ్మిదో అంతస్తులోకి మార్చాలని నిర్ణయించారు. ప్రస్తుతం తొమ్మిదో అంతస్తులో సీఎంవో ఏర్పాటు కోసం పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు సెక్రటేరియట్ లోపల మరికొన్ని మార్పులు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలకి సర్వం సిద్ధం

హైదరాబాద్, జూన్ 3: లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జంట నగరాల పరిధిలో కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. ఇక ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత ఎవరూ కూడా బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన రహదారులపై బాణాసంచా కాల్చొద్దని ఆంక్షలు విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిబంధన జూన్ 4వ తేదీన ఉదయం 6 గంటల నుంచి జూన్ 5 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సీపీ స్పష్టం చేశారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి నేపథ్యంలో హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు మంగళవారం మూతపడనున్నాయి. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జూన్ 4న ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. నగరంలో ఐదుగురికి మించి గుమిగూడకుండా ఆంక్షలు అమలుచేయనున్నారు.

కౌంటింగ్‌పై కేర్ తీస్కోవాలి - అభ్యర్థులంతా అప్రమత్తంగా ఉండాలి : జూమ్ మీటింగ్‌లో రేవంత్

హైదరాబాద్, జూన్ 3:కౌంటింగ్ సమయంలో అభ్యర్థులంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌చార్జిలు, మంత్రులు, ఏఐసీసీ సెక్రెటరీలతో రెడ్డి జూమ్ సమావేశం నిర్వహించారు.

పోటా పోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్ జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలన్నారు.

సీనియర్లను కూడా తీసుకెళ్లండి..

సీనియర్ నాయకులను కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. ప్రతి రౌండ్‌లో కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి వీటన్నింటిపై అవగాహనతో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలు, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

మణుగూరులో భారీగా గంజాయి పట్టివేత.. ఐదుగురి అరెస్ట్

హైదరాబాద్, జూన్ 3:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఏపీ నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు ఓ ట్రాలీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 1.19 కోట్లు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వరల్డ్ రికార్డు సృష్టించిన భారత్‌ఓటింగ్

- జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ

- కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్

న్యూ డిల్లీ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ వేంధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు.దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు.. రూ. 200 కోట్ల నగదు, మద్యం సీజ్

హైదరాబాద్, జూన్ 3: తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాలు జూన్ 4వ తేదీన వెల్లడి కానున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి మార్చి 16వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ వ్యాప్తంగా రూ. 200 కోట్ల విలువ చేసే నగదు, మద్యం, విలువైన ఆభరణాలు, నార్కోటిక్ డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఈ నెల 6వ తేదీ వరకు అమల్లో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు.రూ. 99.16 కోట్ల నగదు, రూ. 11.48 కోట్ల విలువ చేసే మద్యం, రూ. 14.52 కోట్ల విలువ చేసే నార్కోటిక్ డ్రగ్స్, రూ. 63.19 కోట్ల విలువ చేసే ఆభరణాలు(92.271 కిలోల బంగారం, 178.657 కిలోల వెండి), రూ. 11.91 కోట్ల విలువ చేసే ఇతర వస్తువులను సీజ్ చేశారు. 2019 ఎన్నికల్లో కేవలం 46.3 కోట్ల విలువ చేసే నగదు, ఆభరణాలు, మద్యం సీజ్ చేశారు. ఇప్పుడు ఆ సంఖ్య మూడింతలు పెరిగింది.

చల్లబడ్డ వాతావరణం.. ముందుగానే వచ్చేసిన నైరుతి రుతుపవనాలు..

హైదరాబాద్, జూన్ 3:తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నిన్న(ఆదివారం) సాయంత్రం నుంచి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నిన్న మధ్యాహ్నం వరకు ఎండలు దంచి కొట్టగా.. ఆ తర్వాత సాయంత్రం వరకు వాతావరణం మారిపోయింది. వర్షం కురిసి వాతావరణం చల్లబడింది. ఇక తెలంగాణలోకి నైరుతి రుతుప వనాలు ప్రవేశించాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.

ఇక రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్లగొండలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో పాటుగా రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయని అధికారులు వెల్లడించారు. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణను తాకుతాయి నైరుతి రుతుపవనాలు. కానీ.. ఈ ఏడాది వారం రోజుల ముందుగానే వచ్చేశాయి.

ఈ నేపథ్యంలో రైతులకు కలిసి వచ్చే అవకాశం ఉంది. ముందుగానే పంటలు వేసేందుకు రెడీ అవుతున్నాయి. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించారు. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు తెలంగాణలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది.

బక్రీద్ పండుగకు సెలవును ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ 0; : ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు చేసుకునే బక్రీద్ పండుగ సెలవును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం ఈ పండుగ జూన్ 17న ప్రకటించింది. అయితే అర్ధచంద్రాకార నెలవంక దర్శనంపైనే పండుగ తేదీ నిర్ధారణ కానున్నది. నెలవంక జూన్ 7న కనిపిస్తే బక్రీద్ జూన్ 17 ఉంటుంది. లేకుంటే జూన్ 18న ఉంటుంది.బక్రీద్ పండుగకు ముందే వివిధ దుకాణాలలో అమ్మకాలు ఊపందుకున్నాయి. బక్రీద్‌కు ముందే పశు వర్తకులు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, యూపీ, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వస్తున్నారు. వారంతా తాత్కాలిక మార్కెట్లలో తమ జీవాలను అమ్ముతున్నారు.బక్రీద్ పండుగకు సెలవు ఇవ్వడంతో పాటు జూన్ 25న వచ్చే ఈద్-ఈ-ఘదీర్‌కు కూడా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల ధుల్ హిజా&రుఖ 10 రోజున బక్రీద్ పండుగ చేసకుంటారు. నాడు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు నమాజ్ చేస్తారు. గత ఏడాది ఖుర్బానీకి జంతువుల డిమాండ్ బాగా ఉండింది. నెలవంక దర్శనం మీద బక్రీద్ ఏ రోజనేది ఆధారపడి ఉంటుంది కనుక బక్రీద్ పండుగ రోజును అటుయిటుగా తెలంగాణ ప్రభుత్వం మార్చే అవకాశం కూడా ఉంది. ముస్లింలు బక్రీద్ ను 'ఈద్ అల్-అధా' అని కూడా పిలుస్తారు.

వాటర్ ట్యాంక్‌లో శవం, అదే నీళ్లను పదిరోజులుగా తాగుతున్న జనం

హైదరాబాద్, జూన్ 3:నాగార్జునసాగర్ ఉదంతం మరువకముందే నల్లగొండలో మరో ఘోరం చోటు చేసుకుంది. నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. డెడ్‌బాడీ హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జునసాగర్‌లో ఎండల తాకిడితో.. దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే.

విషాదం..గోడకూలి ఇద్దరు చిన్నారులు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, జూన్ 3: రాజేంద్రనగర్‌లోని బాబుల్‌రెడ్డి నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. రాత్రి కురిసిన వర్షానికి ఇంటి ప్రహరీ గోడ కూలి బాలిక 8(నూర్జహాన్), బాలుడు 3(ఆసిఫ్ పర్వీన్) మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే చికిత్స కోసం క్షతగాత్రులను హాస్పిటల్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గోల్కొండ బోనాల జాతర డేట్ ఫిక్స్..

హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా జరిగే పండుగలలో బోనాల పండుగ ఒకటి. ఆషాడ మాసంలో గోల్కొండ బోనాలు మహానగరంలో ఘనంగా జరుగుతాయి. కాగా, ఈ ఏడాది బోనాల జాతర తేదీలను జాతర ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఆషాడ మాసంలో జులై 7వ తేదీ నుంచి బోనాల జాతరను ప్రారంభిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సబ్యులు వెల్లడించారు.

అలాగే, పాతబస్తీలోని లాల్ దర్వాజతోపాటు అన్ని ఆలయాల్లో జులై 19న బోనాల జాతరను ప్రారంభించనున్నారు. జూలై 28న బోనాలు సమర్పించాలని.. అలాగే జూలై 29న జాతర, సామూహిక ఘటాల ఊరేగింపు ఉంటుందని జాతర ఉత్సవ కమిటీ తెలిపింది.

పాక్‌కు రహస్యాలు చేరవేసిన కేసు.. బ్రహ్మోస్ మాజీ ఇంజినీర్‌కు జీవిత ఖైదు

నాగ్‌పూర్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్): : పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు రహస్యాలు చేరవేసిన కేసులో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ ఇంజినీర్ నిశాంత్ అగర్వాల్‌కు జీవిత ఖైదు పడింది. అధికారిక రహస్యాల చట్టం కింద నాగ్‌పూర్ జిల్లా కోర్టు ఈ శిక్ష విధించింది.

దీనికింద అతడు 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షఅనుభవించాల్సి ఉంటుంది. అలాగే కోర్టు రూ.3 వేల జరిమానా విధించింది. నాగ్‌పూర్ లోని బ్రహ్మోస్ సంస్థకు చెందిన మిస్సైల్ కేంద్రం లోని టెక్నికల్ రీసెర్చి సెక్షన్‌లో నిశాంత్ విధులు నిర్వర్తించేవాడు.ఆ సమయంలో సంస్థకు చెందిన అత్యంత సున్నితమైన సాంకేతిక సమాచారాన్ని ఐఎస్ఐకు లీక్ చేశాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. 2018లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన మిలిటరీ ఇంటిలిజెన్స్, ఉగ్రవాద నిరోధక బృందాలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అతడు అరెస్టయ్యాడు. తర్వాత పలు సెక్షన్ల కింద అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. విచారణ అనంతరం తాజాగా నాగ్‌పూర్ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. డీఆర్‌డీఓ , రష్యా సంయుక్తంగా ఈ బ్రహ్మోస్ సంస్థను నిర్వహిస్తున్నాయి.

నేడు మద్యం దుకాణాలు బంద్.. హైదరాబాద్‌లో 144 సెక్షన్

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు (చితినివ రాష్ట్రనీజూబ) మూతపడనున్నాయి. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జూన్ 4న ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. నగరంలో ఐదుగురికి మించి గుమిగూడకుండా ఆంక్షలు అమలుచేయనున్నారు. అదేవిధంగా వైన్స్ షాపులు మూసివేయాలని ఆదేశాలు జారీచేశారు.

ఎవరైన అక్రమం గా మద్యం నిల్వ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రాష్ట్రంలో గత నెల 13న లోక్‌సభ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసింది. ఓట్లను జూన్ 4న లెక్కించనున్నారు. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 19 కౌంటింగ్ కేంద్రాలున్నాయి.

నేటి కందం- నేటికీ అందం

సాటియె లేనట్టి పగిది
మేటిగ మానవ తతులను మించిన ధృతిలో
దీటుగ నింగిన త్రిప్పగ
వాటెయిరు బెలూను వచ్చె నాశ్చర్యముగన్

(4-6-1783 మొట్టమొదటి హాట్ ఎయిర్ బెలూన్ నింగిలోనికి ఎగిరిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

అభాగ్య బాలల్ని అక్కున చేర్చుకోలేమా !

(04 జూన్ 'అంతర్జాతీయ దురాక్రమణ బాధిత బాలల దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా బాలలకు కొన్ని నిర్దిష్టమైన హక్కులు ఉన్నాయి. లేత చిన్నారుల స్వేచ్ఛ మరియు హక్కులను కాలరాస్తూ మానసిక, శారీరక, లైంగిక, హింసాత్మగ, భావోద్వేగ దురాక్రమణలకు వ్యతిరేకంగా ఐరాస ప్రతి ఏటా 04 జూన్ రోజున 'అంతర్జాతీయ దురాక్రమణ బాధిత బాలల దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్)' నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో బాలల స్వేచ్ఛ మరియు హక్కులకు భంగం కలిగిస్తూ, అమాయక బాలల మనసుల్ని తీవ్రంగా గాయపరచడం జరుగుతున్నదని గమనించిన ఐరాస, ఈ సమస్యలకు తగు సమాధానాలు వెతకడం జరుగుతున్నది. 19 ఆగష్టు 1982న జరిగిన ఐరాస అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధ దూకుడుతనానికి పాలస్టీనియన్, లెబనీస్ అమాయక బాలలు మానసిక, శారీరక మరియు భావోద్వేగ సంఘర్షణలకు లోనైనారని గుర్తించి, ప్రతి ఏటా 04 జూన్ రోజున ఈ దినాన్ని పాటించాలని నిర్ణయించారు. నేడు కొనసాగుతున్న ఇజ్రాయిల్ – హమాస్, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాలతో వేల బాలలు చనిపోవడం, నిరాశ్రయులు కావడం, దుర్భర పరిస్థితుల్లో బతుకులు ఈడ్చడం కొనసాగుతోంది.

బాల్యంపై దురాక్రమణ దాడి:

యుద్ధాల్లో పిల్లలను చేర్చుకొనడం, లైంగిక వేదింపులు, బాలల అపహరణాలు, పాఠశాలలు / ఆసుపత్రుల వేదింపులు మరియు అమానవీయ చర్యలు లాంటి దురాక్రమణలు పిల్లల శారీరక మానసిక స్థితులపై చెరపలేని అపార వేదనలను మిగులుస్తున్నాయి. బాలల హక్కులను హరించడం అంటేనే భవిష్యత్ పౌరులను అణచి వేసినట్లుగా, భావి ప్రపంచ పౌరులను ప్రభావితం చేసినట్లుగా భావించాలి. యుద్ధాలు, స్థానిక సంఘర్షణలు లాంటివి ప్రపంచంలో ఏ మూలన జరిగినా బాలల హక్కులకు వ్యతిరేకంగా దురాక్రమణలకు లోనుకావడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల బాలలు దురాక్రమణలకు గురి అవుతున్నారని, వీరిలో 50 మిలియన్ల పిల్లలు ఇండ్లకు దూరంగా అనాధలుగా మారి పోయి పలు హింసాత్మక ఘటనల్ని అనుభవిస్తున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. వివిధ దేశాల్లో దాదాపు 200 మిలియన్ల పిల్లలు లైంగిక వేదింపులకు గురికావడం జరుగుతున్నది. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, చైనా, అర్జెంటీన, రష్యా, నైజీరియా మరియు ఇండోనేషియా దేశాల్లో బాలల హక్కులకు విఘాతం అధికంగా కలుగుతున్నదని, పిల్లలకు కనీస భద్రత కరువైందని తేలింది. ఐరాస సమగ్రాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 వరకు పిల్లలపై జరిగే దుర్వినియోగ క్రియలు, దోపిడి, అక్రమ రవాణ, లైంగిక వేదింపులు లాంటి అంశాలకు చరమగీతం పాడాలని ఐరాస నిర్ణయించింది.

అభాగ్య బాలల్ని అక్కున చేర్చుకోలేమా..!

వివిధ రకాలైన దురాక్రమణలకు గురైన బాలలను పరిరక్షించే సంస్థలకు ప్రోత్సాహాన్నివ్వడం, అభాగ్య బాలల్ని అక్కున చేర్చుకోవడం, బాలల హక్కుల పరిరక్షణ సంస్థలకు ఆర్థిక చేయూత ఇవ్వడం, పిల్లల పట్ల జరిగే హింసాత్మక ఘటనలను వ్యతిరేకించడం, అనాథ పిల్లలకు ఆశ్రమం ఇవ్వడం లాంటి కార్యక్రమాలను ఈ రోజున చర్చించడం మరియు చేయూతనివ్వడం జరుగుతుంది. బాలలు అభాగ్య బలహీన బాధితులు కాదని, వారి సమగ్ర ఎదుగుదలకు ప్రేమ మరియు సంరక్షణ అవసరమని తెలుసుకోవాలి. స్వార్థ బుద్ధికి పరాకాష్ట బాలల హక్కులను ఉల్లంఘించడమే అని గుర్తుంచుకోవాలి. పిల్లలపై దురాక్రమణ ఘోర నేరమని గమనించాలి.

శరీర గాయాలు కాలంతో మానవచ్చు, కాని మనసులపై పడిన గాయాలు బయటకు కనిపించకుండా దాగి ఉంటూ వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తాయని తెలుసుకోవాలి. బాలల హక్కులను హరించరాదని, అలాంటి ఘటనలు జరిగితే ప్రతిఘటించాలనే కనీస బాధ్యతగల పౌరులుగా ప్రవర్తిద్దాం. బాలల్ని భావి విశ్వ పౌరులుగా సంరక్షించుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

దేశంలో తీవ్రమైన ఎండ వేడిమి సన్నాహక చర్యలపై సమీక్షించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 3:దేశం లో తీవ్రమైన ఎండ వేడిమి కొనసాగుతూ ఉండడం మరియు రుతుపవనాల రాకడ ఆరంభం కావడం తో ముడిపడ్డ సన్నాహక చర్యల ను సమీక్షించడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న 7, లోక్ కల్యాణ్ మార్గ్ లోని తన నివాసం లో ఏర్పాటైన సమీక్ష సమావేశాని కి అధ్యక్షత ను వహించారు.

ఐఎమ్ డి యొక్క ముందస్తు అంచనా ల ప్రకారం, రాజస్థాన్, గుజరాత్ మరియు మధ్య ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల లో తీవ్రమైన ఎండ వేడిమి కొనసాగే సూచన లు ఉన్నాయి అని ప్రధాన మంత్రి దృష్టి కి తీసుకు రావడమైంది.

ఈ సంవత్సరం లో, దేశం లో అనేక ప్రాంతాల లో రుతుపవనాలు సామాన్యం గాను మరియు సామాన్యం నుండి అధికం గాను ద్వీపకల్ప భారతదేశం లోని కొన్ని ప్రాంతాల లో సామాన్యం కంటే తక్కువ గాను ఉండవచ్చన్న అంచనాలు ఉన్నాయి.

మంటలు చెలరేగే ఘటనల ను అడ్డుకోవడం కోసం మరియు వాటి ని ఎదుర్కోవడం కోసం క్రమం తప్పని రీతి న తగిన అభ్యాసాల ను నిర్వహిస్తూ ఉండాలి అని ప్రధాన మంత్రి ఆదేశించారు. ఆసుపత్రుల లోను మరియు ఇతర సార్వజనిక ప్రదేశాల లోను అగ్ని సురక్ష మరియు విద్యుత్తు సురక్ష చర్యల తాలూకు నమీక్ష ను క్రమం తప్పక అమలుజరుపుతూ ఉండాలి అని ఆయన అన్నారు. అరణ్యాల లో అగ్ని రేఖ యొక్క నిర్వహణ మరియు బయోమాస్ ను ఫలప్రదం గా ఉపయోగించుకోవడం కోసం ఎప్పటికప్పుడు అభ్యాసాలను చేపట్టే పథకాన్ని రూపొందించాలి అని కూడ ఆయన అన్నారు.

అడవుల లో మంటలు రేగే పరిణామాన్ని సకాలం లో గుర్తించడం లో మరియు అటువంటి స్థితి లో చేపట్టవలసిన కార్యాల విషయం లో "వన్ అగ్ని" పోర్టల్ యొక్క ఉపయోగం గురించి ప్రధాన మంత్రి కి తెలియ జేయడమైంది.

ఈ సమావేశం లో ప్రధాన మంత్రి కి ప్రిన్సిపల్ సెక్రట్రీ, కేబినెట్ సెక్రట్రీ, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, భూ విజ్ఞానశాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఎన్ డిఆర్ఎఫ్ డిజి, ఎన్ డిఎమ్ఎ మెంబర్ సెక్రట్రీ, పిఎంఒ లోని మరియు సంబంధి మంత్రిత్వ శాఖల లోని సీనియర్ అధికారులు పాలుపంచుకొన్నారు.

"రేమల్"తుపాను యొక్క ప్రభావాన్ని సమీక్షించిన ప్రధాన మంత్రి

అమరావతి, జూన్ 3 :"రేమల్" తుపాను యొక్క ప్రభావాన్ని గురించి ప్రధాన మంత్రి న్యూ ఢిల్లీ లో 7 లోక్ కల్యాణ్ మార్గ్ లో గల తన నివాసం లో ఈ రోజు నసమీక్ష ను నిర్వహించారు.

తుపాను ప్రభావం కనిపించిన రాష్ట్రాల ను గురించి అధికారులు ఈ సమావేశం లో ప్రధాన మంత్రి కి వివరించారు. మరియు మిజోరమ్, అసమ్, మణిపుర్, మేఘాలయ మరియు త్రిపురల లో కొండచరియలు విరిగిపడడం మరియు వరద ల రాకపోకల కు అనువు గా చేయడం కారణంగా వాటిల్లిన ప్రాణ నష్టాన్ని గురించి, ఇంకా ఇళ్ల కు, సంపత్తి కి సంభవించిన నష్టాన్ని గురించి కూడ ఈ సమావేశం లో చర్చించడమైంది. అవసరపడిన మేరకు ఎన్ డిఆర్ఎఫ్ జట్టుల ను రంగం లోకి దింపడమైంది. బాధితుల ను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించి సురక్షిత ప్రదేశాల కు చేర్చడం, వాయు మార్గం ద్వారా తరలింపులను చేపట్టడం తో పాటు రహదారుల పైన ఏర్పడ్డ అవరోధాల ను తొలగించి రహదారుల ను తిరిగి రాకపోకల కు అనువు గా చేయడం వంటి కార్యకలాపాల ను నిర్వహించడమైంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల తో దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంప్రదింపులను జరుపుతూ ఉందని ఈ సమావేశం లో ప్రస్తావించడమైంది.

తుపాను బాధిత రాష్ట్రాలకు భారత ప్రభుత్వం పూర్తి సమర్థన ను అందజేయడాన్ని కొనసాగిస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. స్థితి ని పర్యవేక్షిస్తూ ఉండాలని, పునరుద్ధరణ కార్యాలకు అవసరమైన సహాయాన్ని అందించడం కోసం విషయాలను క్రమం తప్పక సమీక్షించాలంటూ దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు ప్రధాన మంత్రి ఆదేశాలను కూడ ఇచ్చారు.ఈ సమావేశం లో ప్రధాన మంత్రి కి ప్రిన్సిపల్ సెక్రట్రి, కేబినెట్ సెక్రట్రి, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, భూ విజ్ఞానశాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఎన్ డిఆర్ఎఫ్ డిజి, ఎన్ డిఎమ్ఎ మెంబర్ సెక్రట్రి, పిఎంఒ లోని మరియు సంబంధి మంత్రిత్వ శాఖల లోని సీనియర్ అధికారులు పాలుపంచుకొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పూర్తి అవగాహనతో ఉండాలి- మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, జూన్ 3: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా కౌంటింగ్ పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ అధికారులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఇవాళ ఉదయం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ బ్యాలెట్ లెక్కింపుపై సంబంధిత అధికారులకు ఏవిధమైన అవగాహన వుందో తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్లి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి, వారు వెలిబుచ్చిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

ఈ శిక్షణ ద్వారా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు సంబంధించిన అంశాలను క్షుణంగా తెలుసుకొని జూన్ 4వ తేదీన కౌంటింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియలో ఫారం-13సి, ఫారం-13ఎ, ఫారం-13బి లకు సంబంధించిన అంశాలను తెలిపారు. వాటిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే సర్వీస్ ఓటర్లకు సంబంధించి బ్యాలెట్ల లెక్కింపులో పూర్తి జాగ్రత్త వహించి మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. ఎలాంటి సొంత అలోచనలకు తావివ్వకుండా ఎన్నికల నిబంధనలను విధిగా పాటించి ఓట్లలెక్కింపు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఎం.గణపతి రావు, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరో పదేళ్ళు ఉమ్మడినే ఉంచాలి.. పీసీసీ మాజీ చీఫ్ శైలజానాథ్

అమరావతి, జూన్ 3 : ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు ఉమ్మడి రాజధాని బంధం నేటితో ముగియడం పట్ల పీసీసీ మాజీ చీఫ్ డాక్టర్ సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌ను మరో 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా పొడిగించాలని డిమాండ్ చేశారు. జూన్ 2న తెలంగాణ స్వతంత్ర రాష్ట్రంగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే.. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు పరిష్కరించకుండానే శాశ్వతంగా ముగింపు పడిందని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్‌ను తెలంగాణకు శాశ్వత రాజధానిగా, ఏపీకి తాత్కాలిక, ఉమ్మడి రాజధానిగా పదేళ్లపాటు కేంద్రం ప్రకటించిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని ఆయన తెలియజేసారు.

విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం ఉమ్మడి రాజధాని ప్రాంతమైన హైదరాబాద్‌లోని పౌరులకు రక్షణ కల్పించే బాధ్యతను గవర్నర్ కు అప్పగించారని, ఉమ్మడి రాజధానిలో నివసించే ప్రజల ప్రాణ, ఆస్తులను, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్ చేతిలో ఉండేవకని, అందుకే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, రేపటి నుంచి ఆస్తుల రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఎలా తీసుకుంటుందని శైలజానాథ్ ప్రశ్నించారు.

సెక్షన్-95 ప్రకారం విద్యార్థులకు పదేళ్లపాటు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించాలని, ఆర్టికల్-317డీ ప్రకారం అడ్మిషన్ల కోటాను పదేళ్లపాటు కొనసాగించాలని, ఎంసెట్ సహా 7 రకాల ప్రవేశ పరీక్షలు కూడా ఉమ్మడిగా జరిగాయని గుర్తు చేశారు. ప్పటి వరకు ఆ పరీక్షల నోటిఫికేషన్లు జూన్ 2కు ముందే విడుదల కావటంతో ఉమ్మడి విద్యార్థి, విద్యార్థినిలకు అవకాశం కలిగిందని శైలజానాథ్ తెలిపారు. ఈ ఒక్క విద్యా సంవత్సరం మాత్రమే ఏపీ విద్యార్థులకు తెలంగాణలో సీట్లు కేటాయిస్తారని, వచ్చే ఏడాది నుండి విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయిందని ఆయన ఆరోపించారు.

10 ఏళ్లలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కృష్ణా, గోదావరి జలాల వంపిణీ గుదిబండగా మారిందని, అపెక్స్ కమిటీలు, నదీ యాజమాన్య బోర్డుల మధ్యే నలుగుతున్నదని, దీనిపై కేంద్రం ఎటూ తేల్చకపోవటం పై శైలజానాథ్ ఆగ్రహం వ్యక్త పరిచారు. రాష్ట్ర విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థలు, పదో షెడ్యూల్‌లోని సంస్థల విభజన తేలలేదని, 68 సంస్థల విభజనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ తెలివినప్పటికి ఏపీ ప్రభుత్వం ముందుకురాకపోవటంతో వీటి విభజన పూర్తికాలేదని తెలిపారు, ఆస్తుల పంపిణీ వివాదాలు, ప్రభుత్వ కార్యాలయాల స్వాధీనం ఇంకా జరగలేకపోవటం సిగ్గుచేటని ఆయన అన్నారు.

స్థానికత ఆధారంగా ఉద్యోగులను కేటాయించాలని ఉద్యోగసంఘాలు కోరినా ఇప్పటి వరకు ఇరు ప్రభుత్వాలు దానిపై దృష్టి పెట్టకపోవటం దురదృష్టకరమని అన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను గాలికొదిలేసారని దుయ్యబట్టారు. ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండానే హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గా కోల్పోవడం తో ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్తు లో అనే కష్టాలు అలుముకుంటాయని, ముఖ్యంగా విద్యార్థులు, యువత పెద్ద ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు.

గత 10 సంవత్సరాలలో ఏపీ కి రాజధాని కూడా లేకుండా పోయిందని, వ్యక్తిగత పౌరుషాలతో రాష్ట్ర లో కనీసం ఒక్కటటంటే ఒక్క మహా నగరాన్ని కూడా ఈ ప్రభుత్వాలు నిర్మించలేదని విమర్శించారు. ఇకనైనా అన్నీ రాజకీయ పార్టీలు వాళ్ళ ఎజెండా ప్రక్కన పెట్టి కలిసి వచ్చే ప్రజా సంఘాలను కలుపుకుని ఏపీ రాజధానిని నిర్మించుకునే వరకూ హైదరాబాద్ ను ఉమ్మడి రాజధాని గా 2014 పునర్విభజన చట్టాన్ని సవరించి కొనసాగించాలని శైలజానాథ్ పిలుపునిచ్చారు.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం.. ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా

అమరావతి, జూన్ 3 :కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో నేడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ''కౌన్సి లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది.

ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించింది.

ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉంది." అని తెలిపారు.

రైలు కింద పడి.. గుర్తుతెలియని వ్యక్తి మృతి

హైదరాబాద్, జూన్ 3: చిట్టిగిద్ద – వికారాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య చించల్పేట్ గ్రామ సమీపంలోని రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని 20 సంవత్సరాల వ్యక్తి శవం లభించిందని వికారాబాద్ రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. సదరు వ్యక్తి ఏదో గుర్తు తెలియని రైలు కింద పడి చనిపోయినట్లు తెలిపారు.

ఈ ఘటనపై రైల్వే పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుని వద్ద అతని చిరునామాకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినట్లయితే సమాచారం తెలియజేయాలని సీఐ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పెడితే తాట తీస్తాం - డీజీపీ వార్నింగ్

అమరావతి, జూన్ 3 :సార్వత్రిక ఎన్నికల పర్వం దాదాపు ముగింపు దశకు చేరుకుంది. మరికొద్ది గంటల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఘర్షణలకు దారి తీసే ప్రతి అంశంపైనా ఎన్నికల సంఘం, పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే సోషల్ మీడియాను ఈసీ, నిఘా విభాగాలు జల్లెడ పడుతున్నాయి. విద్వేషపూరితమైన, రెచ్చగొట్టే పోస్టింగుల విషయంలో కొరడా ఝుళిపిస్తోంది పోలీసు యంత్రాంగం.

ఏకంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు బాస్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా కూడా రంగంలోకి దిగారు. సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ కార్యాలయం స్పష్టం చేసింది. "కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారు. మరికొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము" అని డీజీపీ స్పష్టం చేశారు. ఘర్షణలు, అల్లర్లకు సామాజిక మాధ్యమాల ద్వారా కారణమయ్యే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పిడి యాక్ట్ ప్రయోగించడం లాంటి కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు.

గొడవలు, ఘర్షణలు, హింసకు దారితీసే పోస్టింగులు సోషల్ మీడియాలో పెట్టినవారితో పాటు.. వారిని ప్రోత్సహిస్తున్నవారినీ వదిలిపెట్టేది లేదని ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్ తేల్చి చెప్పారు. అల్లర్లకు దారితీసే సోషల్ మీడియా పోస్టింగులు ఎవరి ప్రోద్బలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామని, ఎట్టిపరిస్థితుల్లోనూ అలాంటివారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అలాగే, రెచ్చగొట్టేలా, బెదిరించేలా ఉన్న పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధమని డీజీపీ కార్యాలయం స్పష్టం చేసింది. సోషల్ మీడియా గ్రూప్ ల అడ్మిన్ లు కూడా అటువంటి పోస్టింగులు ప్రోత్సహించకూడదని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

వంద మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని ఏమీ చేయలేరు

–మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీని వంద మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా ఏమీ చేయలేరన్నారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి . కేసీఆర్ చేసిన అభివృద్ధిని చెరిపేయాలన్న కుట్రను ప్రజలు తిరస్కరిస్తారని హెచ్చరించారు. రాజకీయాలలో విష సంస్కృతిని తెచ్చిందే సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి విజయం ప్రజస్వామ్య వ్యవస్థకు స్ఫూర్తి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా రాజకీయ ప్రలోభాలకు తెరతేసి అభ్యర్థిని నిలిపిన ఘనత రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం, అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం, బొంద పెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తామన్నారు. 25 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, 14 ఏండ్ల పోరాట పటిమ, 10 ఏండ్లు అధికారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌ది. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టి హామీలు అమలు చేయాలని హితవు పలికారు.

ఆహ్వానం

నెలపొడుపు
సాహిత్య సాంస్కృతిక వేదిక
Regd No. 288/2019
మరియు
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో



ధిక్కార
మహాత్మా పూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ

తేది: 08.06.2024 శనివారం, ఉ. 10 గం.లకు
రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్.

ఆహ్వానం : పి. వహీద్ ఖాన్ గారు
కవి, కథకులు

సభాధ్యక్షులు : డా. సంగిశెట్టి శ్రీనివాస్ గారు
సాహిత్య విమర్శకులు, చరిత్ర కారులు

ముఖ్య అతిథి మరియు పుస్తక ఆవిష్కర్త :
బుర్ర వెంకటేశం గారు IAS
విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి తెలంగాణ ప్రభుత్వం

విశిష్ట అతిథులు : గోరటి వెంకన్న గారు
MLC, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత
జూలూరు గౌరీ శంకర్ గారు
మాజీ అధ్యక్షులు తెలంగాణ సాహిత్య అకాడమీ
జి. లక్ష్మీనరసయ్య గారు
కవి, విమర్శకులు
డా. మామిడి హరికృష్ణ గారు
సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం
డా.బి. ప్రసాదమూర్తి గారు
కవి, విమర్శకులు
డా.ఏ. జయంతి గారు
విశ్రాంత అధ్యాపకులు, కవి, రచయిత్రి
డా. పసునూరి రవీందర్ గారు
కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత

సంపాదకుల తరుపున స్పందన :
వనపట్ల సుబ్బయ్య గారు
కవి, రచయిత

వందన సమర్పణ : అమ్ గోత్ వెంకట్ పవార్ గారు
కవి, రచయిత

నిర్వహణ : కందికొండ మోహన్, కల్వకోల్ మద్దిలేటి, ఎదిరెపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్, యం.డి. ఖాజ.

సిమెంట్ కంపెనీ ఎదుట కార్మికుల ఆందోళన..

-మృతిచెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

ఆదిలాబాద్, జూన్ 3:మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం, దేవాపూర్ ఓసీసీ సిమెంట్ కంపెనీ గేట్ ముందు, కార్మికుడి మృత దేహంతో, కుటుంబ సభ్యులు, కార్మికులు ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కంపనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

వివరాలలోకి వెలితే, కంపెనీ వర్క్ షాప్ సేక్షన్ లో విధులు నిర్వహిస్తున్న మేకల రాజేష్ డ్యూటీలో వుండగా గత నెల 28న కోతులు అతనిపై దాడి చేయగా, పక్కన వున్న ఇనుప పైపులపై పడిపోయిన ప్రమాదంలో పక్కటెముకలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఆసుపత్రిలోనే గుండెపోటు రాగ, మంచిర్యాల నుండి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు రాజేష్ ను పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని అన్నారు.

సోమవారం ఉదయం మృతదేహంతో వచ్చిన అంబులెన్స్, కంపెనీ గేట్ ముందు పెట్టీ, రాజేష్ కుటుంబ సభ్యులు, కార్మికులు, రాజకీయ నాయకులు ఆందోళనకు దిగారు. దాంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కంపెనీ కార్మిక సంఘం నాయకులు తిరుపతి రెడ్డి, కంపెనీ అధికారి కులకర్ణితో చర్చలు జరిపారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, డిపెండెంట్ కు ఉద్యోగం, దహన ఖర్చులకు రూ.25వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. దాంతో ఆందోళన విరమించారు.

అద్వాన్న రోడ్డుతో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు..

-ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

భీంపూర్, జూన్ 3: గతుకుల రోడ్డుపై ప్రయాణం సాగిస్తుండగా ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్క గోతిలో కూరుకుపోయిన ఘటన సోమవారం అదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ప్రయాణికులకు పెనుగండం తప్పింది. అదిలాబాద్ నుండి కారంజి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇందుర్ పల్లి సమీపాన అదుపుతప్పి రోడ్డు పక్క గోతిలో కూరుకుపోయింది. కంకర తేలి.. అధ్వాన్నంగా రోడ్డు ఉండగా ఇందూరు పల్లి వద్ద ఆదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆవులను తప్పించబోయి డ్రైవర్ ఒక్కసారి బ్రేక్ వేయడంతో బస్సు రోడ్డుపక్క గోతిలోకి కోరుకుపోయింది.

బస్సు పల్టీ కొట్టి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని ప్రయాణికులు తెలిపారు. డ్రైవర్ చాకచక్యంగా వివరించడం కారణంగా పెనుగండం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో మొత్తం ప్రయాణికులు 35మంది ఉండగా, ఎలాంటి ప్రమాదం జరగలేదు. కంకర రాళ్లు తేలి గుంతలమయంగా మారిన ఈ రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కౌంటింగ్‌కు నాలుగంచెల పటిష్ట భద్రత- ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

కడప, జూన్ 3: ఈనెల 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ స్థానిక మౌంట్ ఫోర్ట్ స్కూల్ లో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ?. కౌంటింగ్ కేంద్రం వద్ద నాలుగంచెల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. బందోబస్తు విధుల్లో ఉన్న జిల్లా పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, ఏ.పి.ఎస్.పి బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూ.ఆర్.టి) లు సిద్ధంగా ఉంటాయని, ఘటన గురించి ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారని ఎస్.పి తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లో సుధాకర్, ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, కడప ఇన్స్పెక్టర్ రాజు, రిమ్స్ సి.ఐ డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, ఏ.ఆర్ కె.రామచంద్ర, పోలీస్ అధికారులు డి.ఎస్.పి మురళీధర్, స్పెషల్ బ్రాంచ్ పాల్గొన్నారు.

ఎగ్జిట్ పోల్స్ ను మించి కూటమికి ఘన విజయం- గంటా శ్రీనివాస్

విశాఖ, జూన్ 3: ఎగ్జిట్ పోల్స్ ను మించి కూటమికి ఘన విజయం వస్తుందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ అన్నారు. కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ? ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలితం రేపు రాబోతుందన్నారు. 5ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలకు రేపటి ఫలితాలతో మోక్షనీ లభించబోతోందన్నారు. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజయం అని చెప్పాయన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం పై కసి పెరిగిందన్నారు. ఎంత త్వరగా ఈ ప్రభుత్వాన్ని తరిమెయ్యాలనే కసి ఓటర్లలో స్పష్టంగా కనిపించిందన్నారు.

ఇతర రాష్ట్రాల నుండి కూడా బస్సుల్లో, ట్రైన్లలో వేలాడుతూ.. ఓట్లు వేసేందుకు వచ్చిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అత్యధిక నమోదైన పోలింగ్ శాతం ప్రజల నాడీకి సంకేతమన్నారు. మళ్లీ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పునర్వైభవం వస్తుందన్నారు. విశాఖలో 7 అసెంబ్లీ పార్లమెంట్ క్లీన్ స్వీప్ చేస్తున్నామన్నారు. అల్లర్లు సృష్టించే వాళ్ళు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికావన్నారు. భీమిలిలో, రాష్ట్రంలో కూడా తెలుగుదేశందే గెలుపు అని గంటా శ్రీనివాస్ తెలిపారు.

జూన్ 4న మద్యం దుకాణాలు బంద్ :పోలీస్ కమిషనర్

ఖమ్మం, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): జూన్ 4 న లోకసభ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 24గంటల పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళ వారం (జూన్ 4వ తేది) ఉదయం 6:00 గంటల నుండి బుధవారం (జూన్ 5వ తేది) ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా వుండేందుకు డ్రై డేగా ప్రకటించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ...శాంతియుత వాతావరణానికి సహకరించాలని సూచించారు.

అర్మేడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. జై శంకర్ పదవి విరమణ

-అభినందనలు తెలిపిన కమాండెంట్లు,సహా ఉద్యోగులు

రంగా రెడ్డి జూన్ 3(ఎక్స్ ప్రెస్ న్యూస్);రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్ అర్మేడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. జై శంకర్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను అతని అనుయాయులు అభినందనలు తెలియ జేస్తూ సన్మానం చేసారు.జై శంకర్ 08-06-1982 న ఏపీఎస్పీ లో పోలీస్ కానిస్టేబుల్గా 7వ బెటాలియన్ నిజామాబాద్ నందు నియమితులయ్యారు.అతను 7వ, బెటాలియన్లో ఖఅ గా 1992 వరకు పనిచేశాడు. మరియు అతను తీవ్రవాద వ్యతిరేక/ ఎన్నికల / గణేష్ నిమజ్జన విదుల్లో తన ప్లాటూన్ / కంపెనీ విదులను విజయవంతంగా పూర్తి చేశాడు. ఎాచిలో కానిస్టేబుల్ గా మరియు హెడ్ కానిస్టిటుల్గా 1992 నుండి ఫిబ్రవరి 2018 వరకు డిప్యూటేషన్ ఎఎఎఖ డ ఎఎఖ విదులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా విధులను సక్రమంగా భాధ్యతతో నిర్వర్తించారు.2016లో సిఐ సెల్ లో విధులు నిర్వర్తించడానికి మరియు ఉగ్రవాద వ్యతిరేక విధులకు పీల్డ్ డ్యూటీ చేయడానికి అధికారులు ప్రత్యేకంగా జయశంకర్ ను ఎంపిక చేయడం జరిగింది .2018 వ సంవత్సరంలో అతను అర్మేడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది 3వ పటలము కు ట్రాన్సఫర్ మీద రావడం జరిగింది. ?? 2003 , -04 కమాండెంట్-02, ఊఇ'బ 12 మరియు నగదు బహుమతులు- 31 లభించాయి. 'ఇతను చురుకైన మరియు నిజాయి తీగల పోలీసు వ్యక్తి. విదులలో నిస్వార్థంతో నిస్పృహతో పాటు నిబద్ధతో అన్ని శాఖలలో తన విదులను నిర్వహించాడు. అతను తన సహోద్యోగులతో సత్సంబంధాలను మరియు స్నేహభావంతో మెలుగుతారు. పోలీసు డెపార్ట్మెంట్ సంధు విదులను తాను ఎంతో ఆసక్తితో నిర్వహిస్తారు. తనకి ఏ సమయంలో నైనా ఎవరైనా అధికారి విదులగురించి తెలియజేస్తే అతను ఎల్లప్పుడూ తిరస్కరించకుండా ఎల్లప్పుడు అధికారులకి విదులలో విధేయుడుగా ఉంటాడు. అతని నిరంతర కఠినమైన సేవలకుగాను అతనికి ''కొత్త సంవత్సరం- 2019" సందర్భంగా మరియు 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా "ఉత్తమసేవాపథకం" అవార్డుకు ఎంపికచేసినారు. మరియు అదేవిధంగా అతనికి 26.01.2023న ప్రతిభావంతమైన సేవకు గాను (ఎఖఓ) ఇండియన్ పోలీస్ మెడల్ను పొందారు.ఈ రెటైర్మెంట్ ఫంక్షన్ కి పి.మురళీకృష్ణ (కమాండెంట్లు), టి.గంగా రామ్ అదనపుకమాండెంట్,ఎం.ఐ.సురేష్ అదనపుకమాండెంట్, అసిస్ట్.కమాండెంట్ ఎ. శ్రీనివాస్ రావు సంక్షేమ అధికారి ఖా ఎ.ఎ ా శ్రీనివాసరావు ఖీ.ఎాఅ హెడ్ క్వార్టర్స్ కంపెనీ, తదితరులు హాజరై అభినందనలు తెలుపడం తో పాటు ఘనంగా వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భద్ర మరియు ప్రధాన కార్యదర్శులు నిఖిల్ సాయి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు ఆంక్షలు

– పిన్నెల్లికి ముందస్తు బెయిల్ ఇచ్చి ఏపీ హైకోర్టు తప్పు చేసింది
– ఇలా చేయడం న్యాయాన్ని అపహాస్యం చేయడమే.. సుప్రీంకోర్టు

న్యూ ఢిల్లీ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఫలితాల వెల్లడి రోజున కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లొద్దని ఆదేశాలు ఇచ్చింది.ఎలక్షన్ సందర్భంగా మే 13న మాచర్లలో ఈవీఎంలను ధ్వంసం చేసిన కేసులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఇటీవల ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పిన్నెల్లిని అరెస్టు చేయకుండా ఉండాలని మినహాయింపు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిన్నెల్లి నుంచి హాని ఉందని పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసింది. పిన్నెల్లిని అరెస్టు చేయకుండా ముందస్తు ఉపశమనం కలిగించి ఏపీ హైకోర్టు తప్పు చేసిందని.. ఇలా చేయడం న్యాయాన్ని అపహాస్యం చేయడమేనని అభిప్రాయపడింది. అలాగే పిన్నెల్లి కేసును ఈ నెల 6వ తేదీన విచారించి.. పరిష్కరించాలని సూచించింది.

తాజ్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు..

న్యూఢిల్లీ, జూన్ 3:ఢిల్లీలో కదులుతున్న రైలులో మంటలు చెలరేగడంతో ఢిల్లీలో గందరగోళం నెలకొంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలు నంబర్ 12280 లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రైలులోని మూడు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులు ఎవరూ గాయపడలేదు, అయితే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

మంటలు ఎలా చెలరేగాయి అనేది ఇంకా తెలియరాలేదు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఢిల్లీ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. బోగీ నెంబర్ డి-3, డి-4, డి-2లలో మంటలు చెలరేగినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం.. ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

శ్రీకాకుళం, జూన్ 3: ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు నిర్వర్తించే పాత్ర అత్యంత కీలకమని, సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని లెక్కింపు ప్రక్రియ సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి ఆదేశించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న లెక్కింపు ప్రక్రియపై రెండవ విడత సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరిశీలకులు శేఖర్ విద్యార్థి, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జీలాని సమూన్, ఎన్నికల తలత్ పర్వేజ్ ఇక్బాల్, రోహిల్, మాలతుస్, ఎస్ సంగమ్, అనుజ కుమార్ దాస్, అశోక్ కుమార్, ఎస్ సంగీత, అజిజ్ శుక్లదాస్ లు పాల్గొన్నారు.

ఈసందర్భంగా పరిశీలకులు శేఖర్ విద్యార్థి మాట్లాడుతూ అబ్జర్వర్ల సమక్షంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గత ఆరు నెలలుగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు రిటర్నింగ్ అధికారులు నుంచి వివిధ స్థాయిలో అధికారులు, సిబ్బంది తదితరులు పని చెయ్యడం జరిగిందన్నారు. అయితే మరో కీలకమైన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పరిశీలకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ నిబంధనల నుసరించి, సకాలంలో విధులకు హాజరుకావాలని, ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులు నిర్వహించాలని, విధులు కేటాయించిన ప్రొసీడింగ్స్ తో పాటు, గుర్తింపు కార్డు కూడా తీసుకురావాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అందరూ సక్సెస్ కావాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో మాస్టర్ ట్రైనర్ శేషగిరి, ఎల్డిఎం సూర్య కిరణ్, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

ఆహ్వానం
వాసా ఫౌండేషన్
ప్రముఖ రచయిత్రి
డా॥ వాసా ప్రభావతి శాస్త్రి
జయంతి సందర్భంగా
చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ గారికి
డా॥ వాసా ప్రభావతి జీవిత సాఫల్య ప్రతిభాపురస్కారం
ప్రముఖ సాహితీవేత్త ప్రా॥ కోలవెన్ను మలయవాసిని గారికి
డా॥ వాసా ప్రభావతి గురుదేవోభవ
గురు పురస్కారం - బహూకరణ
తేది: గురువారం 6 జూన్, 2024 సా॥ 5 గంటలకు
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్
ముఖ్యఅతిథి : డా॥ కె.వి. రమణ ఐఎఎస్. (ఆ) పూర్వ సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ
అధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీ వేత్త
విశిష్ట అతిథి : డా॥ వాణి బండారం పూర్వ ప్రిన్సిపాల్, వనిత మహావిద్యాలయం, హైదరాబాద్
గౌరవ అతిథి : శ్రీమతి శైలజ మిత్ర, ప్రముఖ రచయిత్రి
ఆత్మీయ అతిథులు : శ్రీ గుడిపాటి వెంకటేశ్వర్లు, సంపాదకులు, పాలపిట్ట
శ్రీ పాత్తూరి సుబ్బారావు, సంపాదకులు, సాహితీ కిరణం
డా॥ వాసా ప్రభావతి స్మారక కవితల, కథల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం
సాంస్కృతిక కార్యక్రమం సా॥ 5 నుండి 7 గంటల వరకు :
శ్రీ చంద్రతేజ, శ్రీమతి లక్ష్మీపద్మజ, శ్రీమతి రాధారాణి గార్లచే
'పాడనా తెలుగు పాట' సినీ సంగీత విభావరి
మద్దాళి రఘురామ్ నిర్వాహకులు
డా॥ వాసా ప్రకాశ్ - జె. మీనాక్షి వ్యవస్థాపకులు, వాసా ఫౌండేషన్

గద్వాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ముగింపు వేడుకలు..

మహబూబ్‌నగర్, జూన్ 3:గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం దశాబ్ది ఉత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా, పార్టీ జెండాను ఎగరవేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈసందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ? 60ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ, 14ఏళ్లు కోట్లాడి తొలి మలిదశ ఉద్యమంతో నిజం చేసి కేసీఆర్ 10 ఏళ్ల పాలనతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఎమ్మెల్సీ దంపతులు స్వాతి నవీన్ కుమార్ రెడ్డి దంపతులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫాం ఇచ్చిన రోజు నుండి పోలింగ్ రోజు ఫలితాలు వెలువడే దాకా వెన్నంటి ఉండి తన విజయానికి పూర్తి బాధ్యత స్వీకరించిన గెలుపు కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యేకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.

మాదాపూర్‌లో బైక్ రేసింగ్

-50 మంది అరెస్టు.. 50 వాహనాలు సీజ్
-రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్, జూన్ 3: మితిమీరిన వేగంతో దూసుకుపోతూ.. రహదారులపై ప్రమాదభరితంగా స్టంట్స్ చేస్తూ..

తోటి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తూ.. బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న వారిపై సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఐటీ కారిడార్‌లోని టీ హబ్ పరిసర ప్రాంతాల్లో రాత్రిళ్లు ఈ తరహా బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న 50 మంది యువకులను అదుపులోకి తీసుకొని సదరు వాహనాలను సీజ్ చేశారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపిన వివరాల ప్రకారం..

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదాపూర్ టీ హబ్, ఐటీసీ కోహినూర్, నాలెడ్జి పార్క్, సత్వ బిల్డింగ్, మైహోం భుజా ప్రాంతాల్లోని రహదారులపై రాత్రిళ్లు ముఖ్యంగా వారాంతంలో యువకులు బైక్ రైసింగ్‌లకు పాల్పడుతున్నట్లు సైబరాబాద్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మాదాపూర్ డీసీపీల అదేశాల మేరకు శనివారం రాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న 50 మంది యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి 50 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకుని 336, 341, 184 మోటర్ వెహికల్ యాక్టు కింద కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. ఒక్కో బైక్ రూ.80,000 నుంచి దాదాపు 6 లక్షల వరకు ఖరీదు చేసే స్పోర్ట్స్ వాహనాలు ఉన్నట్లు తెలిపారు.

గతంలోనూ కేసులు నమోదు

రహదారులపై ప్రమాదభరితంగా విన్యాసాలు చేస్తూ రేసింగ్‌లకు పాల్పడుతున్న వారిపై గతంలోనూ కేసులు నమోదు చేసి యువకులకు కౌన్సెలింగ్ సైతం ఇచ్చినట్లు డీసీపీ తెలిపారు. సరైన డాక్యుమెంట్లు, వాహనాలకు నంబరు ప్లేట్లు లేకుండా, రిజిస్ట్రేషన్లు లేకుండా బైక్ రేసింగ్‌లకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఈతరహా బైక్ రేసింగ్‌లకు పాల్పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. సమావేశంలో మాదాపూర్ అడిషన్ డీసీపీ జయరాం, ఏసీపీ శ్రీకాంత్, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మల్లీ పాల ధరలు పెంచిన మదర్ డెయిరీ ..

-రూ.2 మేర ధరలు పెంపు
... జూన్ 3 నుండి అమలు

హైదరాబాద్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ మల్లీ పాల ధరలు పెంచేసింది అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు మదర్ డెయిరీ సోమవారం తెలిపింది. గత 15 నెలలుగా ఇన్‌పుట్ కాస్ట్ పెరగడంతో పాల ధరలు పెంచక తప్పలేదని పేర్కొంది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం నుంచే (జూన్ 3) అమల్లోకి వస్తాయని తెలిపింది. తాజా పెంపుతో టోకెన్ మిల్క్ (బల్క్ వెండెడ్ మిల్క్) లీటర్ ధర రూ.2 పెరిగి రూ.52 నుంచి రూ.54కు చేరింది. అదే సమయంలో టోన్డ్ మిల్క్ లీటర్ ధర రూ.54 నుంచి రూ.56కు, ఆవు పాల ధర రూ.56 నుంచి రూ.58కి, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ.66 నుంచి రూ.68కి, గేదె పాలు లీటరు ధర రూ.70 నుంచి రూ.72కు డబుల్ టోన్డ్ మిల్క్ ధర రూ.48 నుంచి రూ.50కి పెరిగింది. మరోవైపు గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ పాల ధరలను పెంచేసిన విషయం తెలిసిందే. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటించింది. అమూల్ బాటలోనే మదర్ డెయిరీ కూడా పాల ఉత్పత్తులను తాజాగా పెంచింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో రెండు సంస్థలు పాల ధరలను పెంచడం గమనార్హం.

కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తె చదువుకు కేసీఆర్ ఆర్థికసాయం

హైదరాబాద్, జూన్ 3:బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి మరోసారి అండగా నిలిచారు. ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కిష్టయ్య కుటుంబానికి నేనున్నానని ఆనాడే మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు. ఎంబీబీఎస్ చదివిన కిష్టయ్య కుమార్తె ప్రియాంక పీజీ వైద్య విద్య కోసం మరోసారి ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తెను గతంలో కేసీఆర్ ఎంబీబీఎస్ చదివించారు. నాడు ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది. అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం అవసరమైన 24 లక్షల రూపాయల చెక్కును ఆదివారం హైదరాబాద్ నందినగర్‌లోని కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేశారు. అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండని కిష్టయ్య పిల్లలకు బాధ్యత గుర్తుచేశారు.

జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, జూన్ 3:జహంగీర్ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుఅన్నారు. బీఆర్ఎస్ బేగంపేట్ డివిజన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి సోమవారం జహాంగీర్‌ను హాస్పిటల్స్‌లో పరామర్శించారు.

జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, నాయకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఫిలింనగర్‌లో 16గ్రాముల కొకైన్ స్వాధీనం

హైదరాబాద్, జూన్ 3: ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొకైన్ విక్రయిస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నైజీరియాకు చెందిన ఒకోరే కోస్మోస్ రామ్సే అలియాస్ ఆండీ (38) షేక్‌పేట సమీపంలోని వినాయక్‌నగర్‌లో ఉంటూ డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం షేక్‌పేట గణేశ్ మందిరం సమీపంలో ఆండీని ఫిలింనగర్ పోలీసులు తనిఖీ చేయగా.. అతడి వద్ద 16 గ్రాముల కొకైన్ దొరికింది. కర్ణాటకలో ఉంటున్న నైజీరియన్ ఒబాసిన్ నుంచి 30 గ్రాముల కొకైన్ కొనుగోలు చేశానని, 14గ్రాములు గతంలోనే విక్రయించినట్టు ఆండీ వెల్లడించాడు. గతంలో గ్రాము రూ.5వేలకు కొనుగోలు చేసి, నగరంలో గ్రామును రూ.10వేల చొప్పున విక్రయించినట్టు చెప్పాడు. తన వద్ద కొనుగోలు చేసే ఆదర్శ్, సుమిత్, ఇషాన్, ఎన్‌కే కోసం తాజాగా కొకైన్‌తో సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మలేషియాలో అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

హైదరాబాద్, జూన్ 3:మలేషియా తెలంగాణ అసోసియేషన్ (ఓజుం) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కౌలాలంపూర్‌లోని బ్రిక్‌ఫీల్డ్స్, ఫైన్ కంటొవిఎనియంలో జరిగిన ఈ వేడుకలు.. "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతంతో ప్రారంభమయ్యాయి. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అందరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించి ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులతో పాటుగా భారీ సంఖ్యలో ప్రవాసయులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి వెల్లివిరిసేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆట పాటలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రెసిడెంట్ సైదం తిరుపతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులను, 60 ఏండ్ల పోరాట చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత ప్రారంభమైన మలేషియా తెలంగాణ అసోసియేషన్ కూడా పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో త్వరలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలు మూడు రోజుల పాటు జరపడానికి సన్నాహాలు ప్రారంభిస్తుందని తెలిపారు. అలాగే 'మైటా' సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మలేషియా అధ్యక్షులు చిట్టి బాబు, ప్రెసిడెంట్ సైదం తిరుపతి, డిప్యూటీ ప్రెసిడెంట్ చొప్పరి సత్య, వైస్ ప్రెసిడెంట్ బూరెడ్డి మోహన్ రెడ్డి, సెక్రటరీ సందీప్ కుమార్, ట్రేజరర్ మారుతి, జాయింట్ ట్రేజరర్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సంతోష్, రవి వర్మ, కృష్ణ వర్మ, హరి ప్రసాద్, రాములు, సుందర్, కృష్ణ రెడ్డి.. ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ కిరణ్మయి, యూత్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ.. కల్చరల్ వింగ్ మెంబర్స్ విజయ్ కుమార్, చందు, రామ కృష్ణ, రంజిత్, దివ్య, సాహితి, సాయిచరణి, ఇందు.. మైగ్రెంట్ వింగ్ మెంబర్స్ సందీప్ గౌడ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకుంటే మేమేం చేస్తాం.. సూరత్‌లో బీజేపీ ఏకగ్రీవ ఎన్నికపై రాజీవ్ కుమార్

న్యూఢిల్లీ, జూన్ 3: అభ్యర్థులు సొంత నిర్ణయంతో నామినేషన్లు ఉపసంహరించుకుంటే తామేం చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రశ్నించారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలని అభ్యర్థిని ఒత్తిడి చేస్తేనే ఈసీ జోక్యం చేసుకుంటుందని తెలిపారు. గుజరాత్‌లోని సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించారు. మిగతా అభ్యర్థులంతా తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో సూరత్‌లో ఎన్నికలు లేకుండానే బీజేపీ అభ్యర్థి ముఖేష్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించింది.

కాగా, గుజరాత్‌లో అధికారంలో ఉన్న బీజేపీ తన ప్రభావాన్ని వినియోగించిందని, నామినేషన్లు వెనక్కి తీసుకోవాలని సూరత్‌లో పోటీ చేసే అభ్యర్థులందరిపై ఒత్తిడి తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

అయితే నోటాను ఎంచుకునే హక్కు ఓటర్లకు ఉన్నప్పటికీ ఈసీ అక్కడ ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని కొందరు తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో 'నోటా'కు ఓటు వేసే అవకాశం ఓటర్లకు కల్పించాలన్న సుప్రీంకోర్టు తీర్పును ఈసీ ఉల్లంఘించిందా.. అని మీడియా ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఓటర్లకు 'నోటా' హక్కు కల్పించేందుకు వీలుగా ఎన్నికల నిబంధనలను ఏమైనా మార్పు చేస్తారా.. అని అడిగింది.

మరోవైపు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ దీనికి సమాధానమిచ్చారు. నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలని అభ్యర్థిపై ఒత్తిడి చేస్తేనే ఈసీ జోక్యం చేసుకుంటుందని తెలిపారు. అయితే అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంటే మేమేం చేయగలం? అని ప్రశ్నించారు.

'ఒత్తిడికి లోనైతే, వారిని లాక్కెళ్లినా లేదా బలవంతం చేసినా, అక్కడ మా పాత్ర ఉంటుంది. కానీ వారు వారి స్వంత ఇష్టానుసారం చేస్తే, ఏం చేస్తాం' అని అన్నారు. ఒక్క అభ్యర్థి మాత్రమే ఉన్న చోట ఎన్నికలు జరుగాలన్న చట్టాన్ని కోరుకోవడం సరైనదిగా తాను అనుకోవడం లేదన్నారు. అయితే అభ్యర్థి ఎవరినీ బలవంతంగా తొలగించకుండా చూసుకోవడం తప్పనిసరి అని వ్యాఖ్యానించారు.

ఎయిర్‌షోలో రెండు విమానాలు ఢీకొని ఓ పైలట్ మృతి

న్యూ డిల్లీ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : దక్షిణ పోర్చుగల్‌లో జరుగుతున్న ఎయిర్‌షోలో రెండు విమానాలు ఢీకొని ఓ పైలట్ మృతి చెందగా, మరోపైలట్ తీవ్రంగా గాయపడ్డారు. బెజాలో ఆదివారం జరుగుతున్న ఎయిర్‌షోలో ఈ ప్రమాదం జరిగింది. మొత్తం ఆరు విమానాలు విన్యాసాలు ప్రదర్శిస్తుం డగా, ఒకటి వేగంగా పైకి దూసుకెళ్లి మరోదాన్ని ఢీకొట్టింది. దీంతో రెండు విమానాలు కుప్పకూలాయి. ఒకటి ఎయిర్‌బేస్‌కు ఆవల పడగా, మరొకటి సమీపంలో కుప్పకూలింది. దర్యాప్తు చేసి ప్రమాదానికి కారణాలేమిటో గుర్తిస్తా మని పోర్చుగల్ రక్షణ మంత్రి మనో మెలో తెలిపారు. పోర్చుగల్, స్పెయి న్‌కు చెందిన పైలట్లతో కూడిన యాక్ స్టార్స్ అనే ఏరోబాటిక్ గ్రూప్ ఈ వైమానిక విన్యాసాలను ప్రదర్శి స్తోంది. వీటిలో పాల్గొన్న విమానాలన్నీ యాకోవ్లెవ్ యాక్ 52 రకానికి చెంది నవి. మరణించిన పైలట్ స్పెయిన్‌కు చెందిన వ్యక్తి కాగా, గాయపడిన పైల ట్ పోర్చుగల్ పౌరుడు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను ఓ వీక్షకుడు తన కెమెరాలో బంధించి ఎక్స్‌లో పోస్ట్ చేయగా, అది వైరల్ అవుతోంది.

రేవ్ పార్టీ కేసులో నటి హేమను పోలీసులు అరెస్టు

బెంగళూరు జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కర్నాటకలోని బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమను పోలీసులు అరెస్టు చేశారు. విచారణ తరువాత నటి హేమను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. వైద్య పరీక్షల నిమిత్తం హేమను ఆస్పత్రికి తరలించారు. మే 20న బెంగుళూరు రేవ్ పార్టీలో ప్రముఖ తెలుగు నటి హేమతోపాటు పలువురు నటులు పాల్గొన్న విషయం విధితమే. నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ తీసుకున్నట్టుగా తేలినట్టు పోలీసులు వెల్లడించారు. మే 27న హాజరు కావాలని పోలీసులు హేమకు నోటీసులు జారీ చేసింది. తన అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఒక వారం గడువు కావాలని ఆమె కోరారు. జూన్ 1న విచారణకు హాజరు కావాల్సిందిగా సిసిబి పోలీసులు మరో నోటీసును హేమకు పంపించారు. డ్రగ్స్ తీసుకున్నట్టు తేలడంతో ఆమెను అరెస్టు చేసినట్టు సమాచారం. హేమతో పాటు దాదాపుగా 150 మంది రక్త నమూనాలను నార్కోటిక్ టీమ్ సేకరించి పరీక్షించింది.

ఇది ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన : బాల్క సుమన్

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన కొనసాగుతుంది అని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. నిన్న మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ గుండాల దాడిలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్‌ను బాల్క సుమన్ పరామర్శించారు.

ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. పగలతో, కక్షలతో కూడిన పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు.

రాకేష్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హత్య రాజకీయాలపై కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకుంటాం. వారి జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బాల్క సుమన్ తేల్చిచెప్పారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక కోసం జాతీయ స్థాయి సమన్వయ కమిటీ ఢిల్లీలో మొదటి సమావేశాన్ని

న్యూఢిల్లీ, జూన్ 3:ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక కోసం జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సోమవారం న్యూఢిల్లీలోని సహకార మంత్రిత్వ శాఖలో తన తొలి సమావేశాన్ని నిర్వహించింది.

సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భూటానీతో పాటు కార్యదర్శి (వ్యవసాయం మరియు రైతుల సంక్షేమం), కార్యదర్శి (ఆహారం మరియు ప్రజా పంపిణీ), కార్యదర్శి (ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు), ఓఆఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో మొదటి సమావేశం నిర్వహించారు. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఔంఃఖీఆ, చిఆఖీం మరియు ఇతర వాటాదారులు.

గత ఏడాది ప్రారంభించిన 11 రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు స్థితిని కమిటీ సమీక్షించింది. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి వంటి భారత ప్రభుత్వం యొక్క వివిధ పథకాల కలయిక ద్వారా గిడ్డంగులు, అనుకూల నియామక కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్లు, సరసమైన ధరల దుకాణాలు మొదలైన వాటితో సహా ఖంఊా స్థాయిలో వివిధ వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనను ప్రణాళిక ఊహించింది. , అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ , సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ యొక్క ప్రధాన మంత్రి అధికారికీకరణ మొదలైనవి.

వురిమళ్ల ఫౌండేషన్ - అక్షరాల తోవ సంయుక్త ఆధ్వర్యంలో....

జాతీయ స్థాయి కథలు, కవితల పోటీలు - 2024

'వురిమళ్ల శ్రీరాములు' స్మారక కథల పోటీలు :
- కథ చేతిరాతలో 5 పేజీలకు మించరాదు. డి.టి.పి. చేసినచో 3 పేజీలకు మించరాదు.
- అంశం : ఏదైనా సామాజికాంశం
- హామీపత్రం విడిగా రాసి, జతచేయాలి.

నిబంధనలు :

'వురిమళ్ల పద్మజ' స్మారక కవితల పోటీలు :
- కవిత 25 లైన్లకు మించరాదు.
- అంశం : ఏదైనా సామాజికాంశం
- హామీపత్రం విడిగా రాసి, జతచేయాలి.

2024 సంవత్సరానికి గాను "వురిమళ్ల ఫౌండేషన్ - అక్షరాల తోవ" సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి కథలు, కవితలు పోటీలు నిర్వహించనున్నారు.

'వురిమళ్ల శ్రీరాములు' స్మారక కథల పోటీలలో ప్రథమ బహుమతి రూ. 5000/-, ద్వితీయ బహుమతి రూ. 4000/-, తృతీయ బహుమతి రూ. 3000/- లతో పాటు రెండు కన్సలేషన్ బహుమతులు 1000/- ల చొప్పున విజేతలకు ఇవ్వబడును.

'వురిమళ్ల పద్మజ' స్మారక కవితల పోటీలలో ప్రథమ బహుమతి రూ. 4000/-, ద్వితీయ బహుమతి రూ. 3000/-, తృతీయ బహుమతి రూ. 2000/- లతో పాటు రెండు కన్సలేషన్ బహుమతులు 1000/- ల చొప్పున విజేతలకు ఇవ్వబడును.

వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారిలో ఒకరికి "భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ" గార్ల సాహితీ పురస్కారంతో పాటు రూ. 10,000/- నగదు బహుమతి అందజేయబడుతుంది.

కవితలు, కథలు పంపాల్సిన చివరి తేది : 30 జూన్ 2024

కథలు, కవితలు పంపాల్సిన చిరునామా :
రాచమళ్ళ ఉపేందర్, స్టార్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శాంతి లాడ్జి ఎదురుగా, స్టేషన్‌రోడ్, ఖమ్మం - 507001. సెల్ : 98492 77968

పూర్తి వివరాలకు : వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు : వురిమళ్ల సునంద, సెల్ : 9441815722

కాషాయ పార్టీ కనుసన్నల్లో ఎగ్జిట్ పోల్స్ : జితూ పట్వారీ

న్యూఢిల్లీ, జూన్ 3: బీజేపీ నేతలు చెబుతున్న మాటలనే ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడించాయని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ జితూ పట్వారీ అన్నారు.

ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్నో వ్యత్యాసాలున్నాయని, వీటిలో వాస్తవాలేంటనేది మరికొన్ని గంటల్లో వెల్లడికానున్నాయని చెప్పారు.

బీజేపీ నేతలు చెబుతున్న తీరులోనే ఎగ్జిట్ పోల్స్ వెల్లడికావడమంటే కాషాయ నేతలకు అనుకూలంగా వీటిని ఏమార్చారని అర్థమవుతున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ నాలుగు సీట్లు గెలుచుకునే చోట ఎగ్జిట్ పోల్స్ ఆరు సీట్లు చూపాయని, ఆ పార్టీ మూడు స్థానాల్లో పోటీ చేసిన చోట ఆరు సీట్లు గెలుస్తుందని చూపారని జితూ పట్వారీ ఆక్షేపించారు. భోపాల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మధ్యప్రదేశ్‌లో తాము అత్యధిక స్థానాల్లో గెలిచే అవకాశాలున్నా తమ అంచనాలకు పూర్తి భిన్నంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలున్నాయని అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌తో తమ పార్టీ నైతిక స్థైర్యం ఏమాత్రం దెబ్బతినలేదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 295 స్థానాలు పైగా గెలుచుకుంటుందని చెప్పారు.

ఇంకా ప్రజల వద్ద రూ.7,755 కోట్ల విలువైన రెండు వేల నోట్లు: ఆర్బీఐ

న్యూఢిల్లీ, జూన్ 3:ఇంకా ప్రజల వద్ద రెండు వేల నోట్లు (2,000 ఔనీబివఐ) ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇప్పటికీ ప్రజల వద్ద రూ.7,755 కోట్ల విలువైన రెండు వేల నోట్లు ఉన్నట్లు పేర్కొంది. చెలామణిలో లేని ఈ నోట్లలో 97.82 శాతం బ్యాంకులకు తిరిగి వచ్చాయని సోమవారం వెల్లడించింది. రూ.2,000 నోట్ల చెలామణిని ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్బీఐ ప్రకటించింది. ఆ సమయంలో రూ.3.58 లక్షల కోట్ల విలువైన రెండు వేల నోట్లు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. అయితే 2024 మే 31 నాటికి ఇంకా ప్రజల వద్ద ఉన్న రెండు వేల నోట్ల విలువ రూ.7.755 కోట్లకు తగ్గిందని ఆర్బీఐ సోమవారం తెలిపింది. 2023 మే 19 నుంచి ఇప్పటి వరకు 97.82 శాతం నోట్లు తిరిగి వచ్చాయని పేర్కొంది.కాగా, చెలామణిలో లేని రెండు వేల నోటను బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడం లేదా మార్చుకునే సౌకర్యం దేశంలోని అన్ని బ్యాంక్ బ్రాంచ్‌లలో 2023 అక్టోబర్ 7 వరకు అందుబాటులో ఉంది. 2023 మే 19 నుంచి రిజర్వ్ బ్యాంక్ 19 కార్యాలయాల్లో కూడా రూ.2000 నోట్ల మార్పిడి సౌకర్యం ఉంది. 2023 అక్టోబరు 9 తర్వాత కూడా బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ కోసం ఈ నోట్లను ఆర్బీఐ ఇష్యూ కార్యాల యాలు స్వీకరిస్తున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఇంకా కొంతమంది పోస్ట్ ద్వారానూ రూ. 2000 నోట్లను పంపుతున్నారని వెల్లడించింది.

మరోవైపు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని 19 ఆర్బీఐ కార్యాలయాల ద్వారా రూ.2,000 నోట్ల డిపాజిట్ లేదా మార్పిడి జరుగుతున్నట్లు ఆర్బీఐ పేర్కొంది. కాగా, 2016 నవంబర్‌లో పాత రూ.1,000, రూ.500 నోట్లను రద్దు చేయడంతో కొత్తగా రూ.2,000 నోట్లను ప్రవేశపెట్టారు. అయితే 2023 మే 19 నుంచి వీటిని కూడా చెలామణి నుంచి వెనక్కి తీసుకున్నారు.

ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు: రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎంల కౌంటింగ్ కు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఏ హాల్ కి ఆ హాల్ లో ఆయా సెగ్మెంట్ కౌంటింగ్ చేపట్టి, ప్రతి రౌండ్ ఫలితాలు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ లలో ప్రకటిస్తామన్నారు. తుది ఫలితాలు అన్ని అసెంబ్లీ, పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ పూర్తయ్యాక ప్రకటిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్ ఒకేసారి ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. ఫలితాలు ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రదర్శించనున్నట్లు అలాగే, ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, సత్తుపల్లి, మధిర, వైరా బస్టాండ్లలో ఎల్ఇడి తెరలు ఏర్పాటుచేసి, ప్రజలకు ఫలితాల సమాచారం అందించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఏజెంట్లు ఉదయం 6 గంటలకే రావాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్ట్రాంగ్ రూంలు తెరవడానికి ఉదయం 5 గంటలకల్లా రావాలని ఆయన తెలిపారు. పాసులు వెంట తేవాలని, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన అన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్ కు ఇవిఎం ల కదలికలపై సిసికెమెరాలు ఏర్పాటుచేసి, టివి కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు, ఇవిఎం ల కదలికలపై నిఘా పెట్టవచ్చని ఆయన అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాక డిక్లరేషన్, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ర్యాండం గా 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివిప్యాట్ ల లెక్కింపు చేస్తామన్నారు. ఇవిఎం యంత్రాలను కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్ కు తరలించి, భద్రపర్చనున్న ట్లు ఆయన అన్నారు. ఈ సందర్భం గా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోపీనాథ్ ముందే జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

-వంజరి సేవా సంఘం డిమాండ్

హైదరాబాద్ జూన్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశవ్యాప్తంగా ఉన్న ఓ

బి సి,ఎం బి సి వర్గాల హక్కుల కొరకు జీవితాంతం పోరాడిన లోకప్రియ నేత స్వర్గీయ గోపీనాథ్ ముందే జయంతి వర్ధంతిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ వంజరి సేవా సంఘం డిమాండ్ చేసింది. స్వర్గీయ గోపీనాథ్ ముందే పదవ వర్ధంతి సందర్భంగా ఈ రోజు సికింద్రాబాద్ లో జరిగిన ఒక సమావేశంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు జీవితాంతం కృషి చేసి,పార్లమెంటులో తన గళాన్ని వినిపించిన స్వర్గీయ గోపీనాథ్ ముందే జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. స్వర్గీయ గోపీనాథ్ ముందే కలలు నిజం కావాలంటే దేశవ్యాప్తంగా "ఒకే కులానికి ఒకే రిజర్వేషన్" అన్న విధా నం అమల్లోకి తీసుకువచ్చి తెలంగా ణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న వంజరి కులస్తులకు డి. ఎన్.టి హోదా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ము వంజరి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పేదరికంలో మగ్గుతున్న వంజరి కులస్తులకు ప్రత్యేక ఆర్థిక సహకారాన్ని అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణవంజరి, తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ ప్రధాన కార్యదర్శి ధాత్రిక ధర్మరాజు ఉపాధ్యక్షులు వై హరినాథ్, కార్యదర్శి దొరే గంగరాజు,తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకుడు కాలేరు సురేష్, వంజరి టుడే ఎడిటర్ కాలేరు రూపా జ్యోతి పాల్గొన్నారు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు, మంగాపురం తండా, రాయగూడెం, అప్పలనరసింహా పురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం, చెరువు మదారం, రాజారాంపేట, అజయ్ తండా, భైరవుని పల్లి, తిరుమలపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ...ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22.5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు

నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కులేదని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జూపల్లి కృష్ణారావుని మంత్రివర్గం నుంచి తొలగించాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వనపర్తి, జూన్ 3 : జూపల్లి కృష్ణారావుని మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలి. రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరపాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయ ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపల్లి గ్రామంలో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులు అవుతున్నా నేటికి హంతకులను పట్టు కోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం, దాడులు పెరిగిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా, ఇతర పార్టీ నాయకులను బొంద పెడుతా వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని హితవు పలికారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన జెట్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.

జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ త్వరలో మొదలుపెడుతాం: సీఈసీ

న్యూఢిల్లీ, జూన్ 3: త్వరలోనే జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టనున్నట్లు ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్(అఇఅ ఖీజీతీతిల ఐబీఎజీతీ) వెల్లడించారు. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఎన్నికల తర్వాత పశ్చిమ బెంగాల్‌లో హింస జరగదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియపై అనుమానాలు అవసరం లేదని, అధికారులు, ఏజెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు, అబ్జర్వర్లతో పాటు ప్రజలు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉంటారని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు.

రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడు : హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 3: రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహిగానే చరిత్రలో మిగిలిపోతాడే తప్ప.. ఏనాటికీ ఉద్యమకారుడు కాలేడని విమర్శించారు. ఉద్యమకారులన్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీశ్‌రావు.. జెండా ఆవిష్కరిం చారు. అనంతరం హరీశ్‌రావు మీడి యాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం స్వరాష్ట్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. ఎలాంటి ఆశలు లేకుండా, ఎలాంటి ఆకాంక్షలు లేకుండా, ప్రజల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం, దశాబ్దాల కలను నిజం చేయడం కోసం పనిచేసిన వారందరినీ గుర్తుచేసు కోవడమే ఈ దశాబ్ది ఉత్సవాల్లో నిజమైన పండగ అని హరీశ్‌రావు అన్నారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన జిల్లా నేతలను

గౌరవించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ప్రతి ఒక్కరూ ఉద్యమకారులే అని.. ప్రతి ఒక్కరినీ సన్మానించుకోవాలని తెలిపా రు.తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన పత్రి కా ప్రకటనల్లో ఎక్కడా జై తెలంగాణ అని లేదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల్లో జై తెలంగాణ.. జైజై తెలంగాణ అని కచ్చితంగా ఉండేదని గుర్తుచేశారు. ఆరోజు సమైక్య పాలనలో జై తెలంగాణ మాటను నిషేధించారని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ వదం మాయమైందని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ సోయిని ఖతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం, ప్రయోజనాల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.

విద్యా శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ బుక్ ట్రస్ట్‌తో పాఠశాల విద్యా శాఖ అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 3:డిజిటల్ లైబ్రరీ ప్లాట్‌ఫారమ్, రాష్ట్రీయ కోసం ఒక సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి పాఠశాల విద్యా శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ఉన్నత విద్యా శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ బుక్ ట్రస్ట్‌తో ఈ రోజు న్యూఢిల్లీలో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఇ-పుస్తకాలయ. సెక్రటరీ, ఉన్నత విద్యా శాఖ, శ్రీ కె. సంజయ్ మూర్తి; సెక్రటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉ లిటరసీ (ఆనీూఇఉఒ), శ్రీ సంజయ్ కుమార్; జాయింట్ సెక్రటరీ, శ్రీమతి. ఈ కార్యక్రమంలో అర్చన శర్మ అవస్థి, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ కె. సంజయ్ మూర్తి తన ప్రసంగంలో, పిల్లల జీవితాల్లో నాన్-అకడమిక్ పుస్తకాల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, భవిష్యత్తులో వారి చదువుల క్రమశిక్షణను ఎంచుకోవడంలో ఇది వారికి సహాయపడుతుంది. నేషనల్ బుక్ ట్రస్ట్ రాష్ట్రీయ ఇ-పుస్తకాలయలో చేర్చగలిగే మంచి పుస్తకాలను రాయడానికి విద్యాసంస్థల అధ్యాపకులను ఆహ్వానించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సంజయ్ కుమార్ ప్రసంగిస్తూ, పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాఠకుల భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా రాష్ట్రీయ ఈ-పుస్తకాలయ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, పుస్తకాలు వారికి మరింత అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

రాష్ట్రీయ ఇ-పుస్తకాలయతో అనేక రాష్ట్రాలకు లైబ్రరీ 'లాస్ట్ మైల్' ఉనికి సమస్య పరిష్కారమవుతుందని కూడా ఆయన తెలిపారు. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయ వేదికలో చేర్చాల్సిన పుస్తకాలపై నిర్ణయం తీసుకునే కంటెంట్ ఎన్‌రిచ్‌మెంట్ కమిటీ పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు. రానున్న 2-3 ఏళ్లలో 100కి పైగా భాషల్లో 10000 పుస్తకాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీమతి రాష్ట్రీయ ఇ-పుస్తకాలయలో నాన్-అకడమిక్ టైటిల్స్‌ను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను అవస్థి హైలైట్ చేశారు. ఇంగ్లీషుతో సహా 23 భాషల్లో ఇప్పటికే 1000 పుస్తకాలు ఇ-పుస్తకాలయాలో చేర్చబడ్డాయి.

భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో

అమరవాది ఫౌండేషన్

సాహిత్య, సాంస్కృతిక సంస్థ నిర్వహణలో

శ్రీమతి అమరవాది హైమవతీ-డా.ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్ సాహిత్య పురస్కారం

పురస్కార గ్రహీత : ఆచార్య సి. మృణాళిని

డా.ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్-శ్రీమతి హైమవతి బాల సాహిత్య పురస్కారం

పురస్కార గ్రహీత : శ్రీ గరిపెల్లి అశోక్

డా. అమరవాది నీరజ

బాలల కథలు 'ఏడు రంగుల జండా' పుస్తకావిష్కరణ

13 జూన్, 2024 గురువారం, సాయంత్రం 6 గంటలకు,
సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్ర భారతి, హైదరాబాద్

ముఖ్య అతిథి
శ్రీ మణికొండ వేదకుమార్
సంపాదకులు, బాలచెలిమి బాల వికాస పత్రిక & దక్కన్ లాండ్
చైర్మన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమి

అధ్యక్షులు
డా. పత్తిపాక మోహన్
దక్షణ ప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం

విశిష్ట అతిథులు
డా. జుర్రు చెన్నయ్య
కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు
శ్రీ చొక్కాపు వెంకటరమణ
సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత

అమరవాది ఫౌండేషన్ పక్షాన
డా. అమరవాది నీరజ (అధ్యక్షులు) ● ఎ. సీతారాం (ఉపాధ్యక్షులు) ● చింతకింది మాల్వ్య (ప్రధాన కార్యదర్శి) ● డా. హారిక చెరుకుపల్లి (నిర్వాహక కార్యదర్శి)

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ భారీ మెజార్టీతో గెలవాలని రాజన్నను మొక్కుకున్న ఓ బి సి చైర్మన్ ఆర్ దీపేష్ రాజ్ వర్మ

రాజన్న సిరిసిల్ల, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ భారీ మెజార్టీతో గెలవాలని రాజన్నను మొక్కుకున్న ఓ బి సి చైర్మన్ ఆర్ దీపేష్ రాజ్ వర్మవేములవాడలో తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న ఆర్ దీపేష్ రాజ్ వర్మ అనంతరం బద్ది పోచమ్మ దేవాలయం, భీమేశ్వర దేవాలయం దర్శనం అనంతరం మాట్లాడుతూ అసదుద్దీన్ హైదరాబాద్ పార్లమెంట్ ఓవైసీ ఐదు సార్లు విజయం సాధించారని ఈసారి కూడా జరిగే ఎన్నికల్లో రిసల్ట్ లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుండి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడిమొక్కులు చెల్లించి స్వామివారిని దర్శించుకున్నారు

ఆవులను వధించకండి.. చట్టాలను గౌరవించండి..!

-దేశ సమైక్యత, సమగ్రత కోసం నిషేధాజ్ఞలు ఉల్లంఘించకండి

-మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ పిలుపు

కరీంనగర్, జూన్ 3: (నేటినిజం ప్రతినిధి) దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడుని బంధనలు ఉల్లంఘించకూడదని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం ముఫ్తి ఫియాస్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గో రక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

ఎఎఈఒ సమస్తా బాండ్ల ద్వారా రూ. 1,000 కోట్లు ని సేకరించింది, సంవత్సరానికి 10.50% వరకు రిటర్న్ ఆఫర్ చేస్తుంది

హైదరాబాద్, జూన్ 3:ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫినాన్స్, అనేది భారత దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫినాన్స్ సంస్థ(ఎన్ బి ఎఫ్ సి- ఏం ఎఫ్ ఐ). ఇది సూరక్షితమిన బాండ్స్ యొక్క సామాజిక జారీ ద్వారా 1,000 కోట్ల రూపాయలను సేకరించింది. వీటిని క్యాపిటల్ ని వ్యాపార ఎదుగుదల కోసం ఉపయోగపడుతుంది. బాండ్స్ 10.50% ని ఆఫర్ చేస్తున్నాయి మరియు ఎక్కువ స్థాయి సంరక్షణ ని అందిసున్నాయి. ఈ జారీ సోమవారం, జూన్ 3, 2024 న మొదలవుతుంది. జూన్ 14 , 2024 శుక్రవారం ముగుసుంది.ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫినాన్స్ బాండ్స్ ని జారీ చేస్తుంది. సుమారు 200 కోట్ల రూపాయల కి అందిస్తుంది. పచ్చ షూ ఎంపిక ద్వారా 800 కోట్ల రూపాయల ఎక్కువ సబ్స్ క్రిప్షన్ ని అందిస్తున్నాయి, 60 సంవత్సరాల కాల వ్యవధిలో ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త బాండ్లు సంవత్సరానికి 10.50% కన్నా ఎక్కువ కూపన్ రేట్ ని అందిసున్నాయి . 24 నెలలు, 36 నెలలు 60 నెలల వరకు ఎన్ సి డి అందుబాటులో ఉంటుంది. వడ్డీ చెల్లింపు అనేది ప్రతి నెల మరియు సంవత్సరం కి ఒకసారి సిరీస్ లో జరుగుతాయి."ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫినాన్స్ భారత దేశం అతటా 1,500 బ్రాంచీలలో భౌతిక స్థిరత్వం ఉంది. ఇది బాగా వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో ద్వారా అండర్‌సర్వ్డ్ అన్‌సర్వ్డ్ జనాభా యొక్క క్రెడిట్ అవసరాలను అందిస్తుంది, ప్రధానంగా వెనుకబడిన నేపథ్యం నుండి వచ్చిన మహిళా వ్యవస్థాపకులు. సేకరించిన ఫండ్స్ క్రెడిట్ డిమాండ్ ని అలాంటి వినియోగదారుల నుంచి వ్యాపార ఎదుగుదల ని పెంచడానికి వాడుతున్నారు." అని ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫినాన్స్ యొక్క ఎం డి, సీ ఈ వొ మిస్టర్ వెంకటేష్ అన్నారు. ఐ ఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కూడా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో రూ. 503.05 కోట్ల నికర లాభాన్ని నివేదించింది, నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులు సంవత్సరానికి 34.67% పెరిగి రికార్డు స్థాయిలో రూ.14,211.28 కోట్లకు చేరుకున్నాయి. ఐ ఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కస్టమర్ల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 23.54 లక్షల మంది కస్టమర్‌ల నుండి మార్చి 31, 2024 నాటికి 30,01 లక్షల మంది కస్టమర్‌లకు పెరిగింది, భారతదేశం లోని చిన్న గ్రామీణ సెమి-అర్బన్ లొకేషన్‌లలో ఎక్కువగా మహిళలు ఉన్నారు. ఐ ఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్, ఇది రిటైల్-కేంద్రీకృత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, ఐ ఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ, భారతదేశం లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత స్థితిస్థాపకమైన మైక్రోఫై టనాన్స్ సంస్థలలో ఒకటి. ఐ ఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కార్యకలాపాలు నిర్వహించే సంవత్సరాల లో తక్కువ స్థాయి ఎన్ పి ఎలను స్థిరంగా నిర్వహిస్తోంది మంచి నాణ్యత గల ఆస్తులపై దృష్టి సారిస్తోంది. ఫైనాన్స్ సియల్ ఇయర్ 24 చివరి నాటికి ఐ ఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ నికర నిరర్థక ఆస్తులు 0.34% వద్ద ఉండగా, స్థూల ఎన్పిఎ 1.91% వద్ద ఉంది. కంపెనీ నికర విలువ ఏడాది ప్రాతిపదికన 51% పెరిగి రూ.1,919.99 కోట్లకు చేరుకుంది. ఐ ఐఎఫ్ ఎల్ సమస్తా ఫైనాన్స్ దేశవ్యాప్తంగా 1,648 శాఖల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. 16,519 మంది ఉద్యోగులతో (ట్రైనీలతో సహా) బలమైన శ్రామిక శక్తిని కలిగి ఉంది. ఏప్రిల్ 2024 లో నాబార్డ్ యొక్క చైర్ మ్యాన్ డాక్టర్ గోవిందా రాజులు చింతల ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త లో చేరారు. ఆయన ఈ బోర్డ్ కి చరీ మ్యాన్.భారత దేశం యొక్క ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ యొక్క ముందు మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ కాలెగండ మందన్న నానయ్య ఐ ఐ ఎఫ్ ఎల్ యొక్క సహ ప్రచార మిస్టర్ ఆర్ వెంకటరా మన్ కూడా బోర్డ్ లో చేరారు.మిస్టర్ వెంకటరామన్ అదనపు డైరెక్టర్(ఎక్స్కీక్యూటివ్ గా కాకుండా) చరారు, డాక్టర్ చింతల మిస్టర్ నన్నయ్య అదనపు డైరెక్టర్ గా చేరారు. ప్రస్తుతం ఆ బోర్డ్ లో ఆరుగురు సంహాయులు ఉన్నారు.ఇష్యూకి లీడ్ మేనేజర్లు ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఐ ఐ ఎఫ్ ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్. పెట్టుబడిదారులకు బి ఎస్ ఈ లిమిటెడ్ లో ఎన్ సి డి లు జారీ తా చేయబడతాయి మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్ ఎస్ ఈ) డబ్బాని అందిస్తుంది. ఎన్ సి డి అనేది 1,000 రూయయాల ముఖ విలువతో జారీ చేయబడతాయి అన్ని వర్గాల లో కనీస అప్లికేషన్ పరి మాణం రూ. 10,000. పబ్లిక్ ఇష్యూ సోమవారం, జూన్ 3, 2024 న తెరవబడుతుంది మరియు ముందస్తు మూసివేత ఎంపికతో శుక్రవారం, జూన్ 14, 2024న ముగుస్తుంది. ముందుగా వచ్చిన వారికి మొదటి సేవ ఆధారంగా కేటాయింపు చేయబడుతుంది.

డయేరియా, డీహైడ్రేషన్ నుంచి "ఓఆర్ఎస్'తో ఉపశమనం

హైదరాబాద్, జూన్ 3: డీహైడ్రేషన్ నుంచి 'ఓఆర్ఎస్'తో ఉపశమనం లభిస్తుందని సతీష్ చిల్డ్రన్స్ హాస్పిటల్ (వరంగల్) కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. చిన్న పిల్లలలో అతిసారం వేగంగా ద్రవం, ఎలక్ట్రోలైట్‌కు దారి తీస్తుందన్నారు. ఓఆర్ఎస్ ఈ నష్టాలను పునరుద్ధరిస్తుందన్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఉందన్నారు. సరైన మోతాదు కానీ ఉప్పు, చక్కెర మిశ్రమాలు ప్రమాదకరమన్నారు. నీరు, ఎలక్ట్రోలైట్‌ల కచ్చితమైన సమతుల్యత అవసరం అన్నారు. ఇంట్లో తయారు చేసిన అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఇది తీవ్రమైన సందర్భాల్లో మరణంతో సహా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలలో మరణాలకు మూడో ప్రధాన కారణం అతిసారం అన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) ఒక ముఖ్యమైన ఔషధం అయినప్పటికీ, ఇటీవల ఎన్ఎఫ్హెచ్ఎస్ 5 డేటా ప్రకారం.. విరేచనాలతో బాధపడుతున్న పిల్లలలో 60.6 శాతం మాత్రమే ఓఆర్ఎస్ ని వాడుతున్నారని తేలిందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహ హాస్పిటల్ ఉ విహాన్ చిల్డ్రన్స్ క్లినిక్ (వరంగల్) కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి రొండ్ల మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు డీహైడ్రేషన్ అయినప్పుడు ఓఆర్ఎస్ శక్తిని ఇస్తుందన్నారు. అతిసారం, విరేచనాలకు సరైన ఓఆర్ఎస్ ఎంచుకోవడం చాలా అవసరమన్నారు. ఓఆర్ఎస్, చక్కెర పానీయాల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం కీలకమన్నారు. ఈ పానీయాలు కొన్ని ఎలక్ట్రోలైట్లు, ద్రవాలను తిరిగి నింపగలవన్నారు. వేసవి వేడి సమయంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చక్కెర పానీయాలకు బదులు డబ్ల్యుహెచ్ఓ ఆమోదించిన ఓఆర్ఎస్ ఉపయోగించడం చాలా అవసరమన్నారు. డబ్ల్యుహెచ్ఓ ఆమోదించిన ఓఆర్ఎస్ కొన్ని ఉన్నాయి. ఇవి ప్రోలైట్ ఓఆర్ఎస్, డాక్టర్ మోర్పెన్ ఓఆర్ఎస్, ఓఆర్ఎస్ వాలైట్ తదితర బ్రాండ్‌లు కలవు. ఇవి ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి.

సెల్ఫీ తీసుకుంటుండగా కాలుజారి.. సముద్రంలో కొట్టుకుపోయిన అక్కాచెల్లెళ్లు

అమరావతి, జూన్ 3 : అనకాపల్లి జిల్లా విషాదం చోటుచేసుకుంది. సెల్ఫీ తీసుకుంటుండగా కాలు జారి ముగ్గురు ముగ్గురు మహిళలు సముద్రంలో కొట్టుకుపోయారు. వీరిలో ఒకరు మృతిచెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

వివరాల్లోకి వెళ్తే.. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నూకరత్నం(27), కనకదుర్గ (24) అక్కాచెల్లెల్లు. వీరితో పాటు ఎలమంచిలి మండలం గొల్లలపాలేనికి చెందిన ద్వారంపూడి శిరీష (23).. తమకుటుంబానికి చెందిన మరో ఐదుగురితో కలిసి తంతడి బీచ్‌కు ఆదివారం మధ్యాహ్నం విహారయాత్రకు వెళ్లారు. సముద్రపు ఒడ్డున చాలాసేపు సరదాగా గడిపారు. ఇక వెళ్లేముందు ఒక సెల్ఫీ తీసుకుందామని సముద్రపు అంచునకు వెళ్లారు. అక్కడ ఉన్న కొండరాళ్లపై సెల్ఫీ తీసుకుంటుండగా.. అలల ఉధృతికి సముద్రంలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు.

అదే సమయంలో అక్కడ ఉన్న మత్స్యకారులు గమనించి వారిని కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆ ముగ్గురిని వెంటనే కుటుంబసభ్యులు అనకాపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రికి వెళ్లేలోపే నూకరత్నం, కనకదుర్గ మరణించారు. శిరీష ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోంది.

బీట్ ఆఫీసర్, వాచర్ పై యువకుల దాడి : ఇద్దరికీ తీవ్రగాయాలు

ఆదిలాబాద్, జూన్ 3:మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణంలోని తాళ్లపేట రేంజ్ దమ్మన్నపేట అటవీ బీట్ ఆఫీసర్ అల్లం సాయికుమార్, వాచర్ శ్రీనివాస్ పై ఆదివారం రాత్రి తాగిన మైకంలో కొందరు యువకులు దాడి చేయగా, ఆ బీట్ ఆఫీసర్ కు, వాచర్ కు తీవ్ర గాయాలయ్యాయి. బీట్ ఆఫీసర్, వాచర్ తపాలాపూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ పై డ్యూటీలో ఉండగా? ఆదివారం రాత్రి 11గంటలకు, అకస్మాత్తుగా వచ్చిన కొందరు యువకులు తాను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అని చెప్పినప్పటికీ, వినకుండా చేతికి ఉన్న కడెంతో శ్రావణ్ దాడి చేసి తీవ్రంగా కొట్టారని ఆయన తెలిపారు.

తనతోపాటు వాచర్ ను కొట్టారని ఆయన చెప్పారు. దాడి చేసిన వారిలో ఇద్దరిని గుర్తించామని, ఆ ఇద్దరు దండేవల్లి మండలంలోని మేదిరిపేటకు చెందిన ఆడెపు శ్రవణ్, తీగల ఉదయ్ అని ఆయన చెప్పారు. తీవ్రగాయాల పాలైన బీట్ ఆఫీసర్, వాచర్ లు ప్రస్తుతం లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యవహారమై జన్నారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చినట్లు రేంజ్ ఆఫీసర్ సుష్మారావు సోమవారం తెలిపారు. ఆ బీట్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రవణ్, ఉదయ్, మరికొందరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు.

పాత పద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్స్ జారీ..

హైదరాబాద్, జూన్ 3:పాత పద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్సులు యథావిధిగా రవాణాశాఖ కార్యాలయాల్లోనే జారీ కానున్నాయి. డ్రైవింగ్ లైసెన్సింగ్ విధానాన్ని మరింత సరళతరం చేస్తున్నట్లు గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఆ మేరకు జూన్ 1 నుంచి కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రాలేదు.

దీంతో పాత విధానంలోనే డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు ఆర్టీఏ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇకపై కూడా డ్రైవింగ్ లైసెన్స్ కోసం తొలుత లెర్నర్ లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసుకుని రాత పరీక్షలకు ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. తర్వాత నిర్ణీత గడువులోగా లైసెన్స్ కోసం డ్రైవింగ్ టెస్టులో పాల్గొని అర్హత సాధిస్తేనే పూర్తి లైసెన్స్ అందించనున్నారు.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అయితే డ్రైవింగ్ లైసెన్స్‌కోసం ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లాల్సినఅ వసరం లేదు. ఆయా డ్రైవింగ్ స్కూళ్లు ఆర్టీఏ వద్ద రిజిస్ట్రిషేన్‌చేసుకుని లైసెన్స్‌లు తీసుకోవాలి. ఆయా స్కూల్లలో తొలుత దరఖాస్తు చేసుకుని టెస్టులో ఉత్తీర్ణత సాధిస్తే ఆ పత్రంతో ఆర్టీఏ కార్యాలయంలో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

అయితే ఈ విషయంలో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఆదేశాలు జారీ కాలేదని, ఈ నేపథ్యంలో పాత పద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్స్‌లను జారీ చేయనున్నట్లు ఆర్టీఏ శాఖ చెబుతోంది.

వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీలో 80వ స్టాఫ్ కోర్సు ప్రారంభమవుతుంది

న్యూఢిల్లీ, జూన్ 3:తమిళనాడులోని వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ (ఆూఅ)లో 80వ స్టాఫ్ కోర్సు ఈరోజు ప్రారంభమైంది. ఈ కోర్సు ఇండియన్ ఆర్మీ, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్‌లోని మిడ్-కెరీర్ ఆఫీసర్‌లకు నైపుణ్యం కలిగిన స్టాఫ్ ఆఫీసర్‌లుగా మరియు భవిష్యత్ మిలిటరీ లీడర్‌లుగా మారడానికి శిక్షణ ఇవ్వడానికి రూపొందించబడింది మరియు సమగ్ర ట్రై-సర్వీసెస్ వాతావరణంలో సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో అధికారులను సన్నద్ధం చేస్తుంది. కోర్సు సమయంలో, 26 స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 38 మంది అధికారులతో సహా 480 మంది విద్యార్థి అధికారులు 45 వారాల వ్యవధిలో ప్రతి సేవ యొక్క పనితీరు మరియు యుద్ధ తత్వాలను వ్యూహాత్మక మరియు కార్యాచరణ స్థాయిలో లోతైన అవగాహన పొందుతారు.

విద్యార్థి అధికారులను ఉద్దేశించి, లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వాట్స్, కమాండెంట్, ఆూఅ యుద్ధం యొక్క డైనమిక్ స్వభావం మరియు స్వభావం, ఎజఅం ప్రపంచం యొక్క లక్షణాలు మరియు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి ఆూఅ విద్యార్థి అధికారులను ఎలా శక్తివంతం చేస్తుందో హైలైట్ చేశారు. అతను ఆర్మీ, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ మధ్య సినర్జీ మరియు ఏకీకరణ యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పాడు మరియు ఆధునిక యుద్ధంలో అతుకులు లేని సహకారాన్ని నిర్ధారించడానికి ప్రతి సేవ యొక్క ప్రత్యేక సామర్థ్యాలను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు.

కమాండెంట్ కూడా విద్యార్థి అధికారులు భారతదేశ సైనిక మరియు భద్రతా ల్యాండ్‌స్కేప్‌పై ప్రభావం చూపుతున్న అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు భౌగోళిక రాజకీయ సమస్యలపై బలమైన అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ అవగాహన వారికి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు సైనిక వ్యూహాలకు సమర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది.

మొదటి-రకం చొరవలో, 80వ స్టాఫ్ కోర్స్ ఇండియన్ ఆర్మీ, నేవీ, వైమానిక దళం మరియు స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి ఎంపిక చేయబడిన విద్యార్థి అధికారుల సమూహం కోసం ప్రత్యేకంగా క్యూరేటెడ్ పాఠ్యాంశాలను కూడా ప్రవేశపెట్టింది. పాఠ్యప్రణాళిక యుద్ధంలో జాయింట్‌నెస్ మరియు ఇంటిగ్రేషన్‌కు సహకార మరియు అంతర్-సేవా విధానాన్ని ప్రోత్సహిస్తుంది మరియు వారి కెరీర్‌లో ఈ ప్రారంభ దశలో ఇంటర్-సర్వీస్ అవగాహన మరియు సహకారంపై దృష్టి పెడుతుంది, తద్వారా రాబోయే థియేటర్ కమాండ్‌ల యుగంలో మార్గనిర్దేశం చేయడానికి వారిని శక్తివంతం చేస్తుంది.

రాష్ట్రాలు/యుటిలు మరియు హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్‌లతో సమావేశంలో రెగ్యులేటరీ ప్రోటోకాల్స్ మరియు ఫైర్-సేఫ్టీ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది

న్యూఢిల్లీ, జూన్ 3:రోగుల (ఔట్ పేషెంట్లు మరియు ఇన్ పేషెంట్లు ఇద్దరూ), సిబ్బంది మరియు సందర్శకుల భద్రత మరియు శ్రేయస్సు ఏదైనా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో అత్యంత ముఖ్యమైనది. ఇటీవల కొన్ని చోట్ల అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఎయిర్-కండీషనర్లు మరియు ఇతర పరికరాలను ఉపయోగించడం వల్ల సబ్-ఆప్టిమల్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ మరియు/లేదా విద్యుత్ లైన్ల ఓవర్‌లోడ్ కారణంగా ఇవి షార్ట్-సర్క్యూట్‌ల ఫలితంగా ఉంటాయి.

ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలతో సంబంధం ఉన్న సంభావ్య ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, మంటలను నివారించడానికి, గుర్తించడానికి మరియు సమర్థవంతంగా ప్రతిస్పందించడానికి కఠినమైన ప్రోటోకాల్‌లు మరియు చర్యలను ఉంచడం అత్యవసరం. పటిష్టమైన ఫైర్ సేఫ్టీ ప్లాన్‌ను ఏర్పాటు చేయడం మరియు అగ్ని-తరలింపు మరియు భద్రతా కసరత్తులు నిర్వహించడం అనేది నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ఉండేలా చూడటమే కాకుండా జీవితాలు మరియు ఆస్తులను కూడా కాపాడుతుంది.

అందువల్ల, అనేక సందర్భాల్లో, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు/యుటిలకు ప్రస్తుత వేసవి నెలలలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని మరియు ఆసుపత్రిలో మంటలు మరింత ముఖ్యమైన ముప్పుగా మారుతాయని, రాష్ట్రాలు/యుటిలు ప్రమాదానికి గురయ్యే ప్రమాదాన్ని గుర్తించడానికి క్రమం తప్పకుండా నివారణ అగ్ని ప్రమాద అంచనా కసరత్తులు నిర్వహించాలని సూచించింది. ప్రాంతాలు.

దీనికి సంబంధించి తాజా సమీక్షా సమావేశం 29 మే 2024న అడిషనల్ సెక్రటరీ (పబ్లిక్ హెల్త్ అండ్ పాలసీ) మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, Dte సహ-ఛైర్మన్‌షిప్‌లో జరిగింది. అన్ని రాష్ట్రాలు/UT.తో GHS. . ఇటీవల ఢిల్లీలోని ఓ ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం నివేదికను చైర్ హైలైట్ చేశారు.

ప్రకటనలు విడుదల చేసే ముందు అడ్వర్టైజర్లు/ అడ్వర్టైజింగ్ ఏజన్సీల స్వీయ ప్రకటనను సుప్రీంకోర్టు తప్పనిసరి

న్యూఢిల్లీ, జూన్ 3:గౌరవనీయమైన సుప్రీం కోర్ట్, రిట్ పిటిషన్ సివిల్ నం. 645/2022-ఎఓం డ ంనితీ. ఎబ. జూఎ డ రాతీబ. 07.05.2024 నాటి ఆర్డర్లలో, అన్ని ప్రకటనదారులు/ప్రకటనల ఏజెన్సీలు ఏదైనా ప్రకటనను ప్రచురించే లేదా ప్రసారం చేసే ముందు తప్పనిసరిగా 'సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికేట్'ని సమర్పించాలని ఆదేశాన్ని జారీ చేసింది. గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ౨ఎ మరియు రేడియో ప్రకటనల కోసం సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ (ఓఎః) యొక్క బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్‌లో మరియు ముద్రణ మరియు కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క పోర్టల్‌లో కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. డిజిటల్/ఇంటర్నెట్ ప్రకటనలు. ప్రకటనదారు/ప్రకటనల ఏజెన్సీ యొక్క అధీకృత ప్రతినిధి సంతకం చేసిన సర్టిఫికెట్‌ను ఈ పోర్టల్‌ల ద్వారా సమర్పించాలి.

పోర్టల్ 4 జూన్ 2024న సక్రియం చేయబడుతుంది. జూన్ 18, 2024న లేదా ఆ తర్వాత జారీ చేయబడే/టెలికాస్ట్/ప్రసారం/ప్రచురింపబడే అన్ని కొత్త ప్రకటనల కోసం అన్ని అడ్వర్టైజర్‌లు మరియు అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు స్వీయ-డిక్లరేషన్ సర్టిఫికేట్ పొందవలసి ఉంటుంది. ం వాటాదారులందరికీ స్వీయ-ధృవీకరణ ప్రక్రియతో తమను తాము పరిచయం చేసుకోవడానికి తగిన సమయాన్ని అందించడానికి రెండు వారాల బఫర్ వ్యవధి ఉంచబడింది. కొనసాగుతున్న ప్రకటనలకు ప్రస్తుతం స్వీయ-ధృవీకరణ అవసరం లేదు.

ప్రకటన తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను కలిగి లేదని మరియు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ రూల్స్, 1994లోని రూల్ 7 మరియు జర్నలిస్టిక్ నిబంధనలతో సహా అన్ని సంబంధిత నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందని ధృవీకరించడం స్వీయ-డిక్లరేషన్ సర్టిఫికేట్. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రవర్తన. ప్రకటనదారు వారి రికార్డుల కోసం సంబంధిత బ్రాడ్‌కాస్టర్, ప్రింటర్, పబ్లిషర్ లేదా ఎలక్ట్రానిక్ మీడియా ప్లాట్‌ఫారమ్‌కు స్వీయ-డిక్లరేషన్ సర్టిఫికేట్‌ను అప్‌లోడ్ చేసినట్లు రుజువును అందించాలి. గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం, చెల్లుబాటు అయ్యే సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికేట్ లేకుండా టెలివిజన్, ప్రింట్ మీడియా లేదా ఇంటర్నెట్‌లో ఎలాంటి ప్రకటనలు అనుమతించబడవు.

సర్కార్ తీరు మారకపోతే.. జనమే తర